విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక








సంపుటి: 16 | సంచిక : 77 | శనివారం 11. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## హైదరాబాద్‌లో తొలి బోనం జగదాంబిక అమ్మవారికే...




- అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- జంట నగరాల్లో బోనాల ఉత్సవాల నిర్వహణ,
- గోల్కొండ కోటలోని జగదాంబికా అమ్మవారి దేవస్థానంలో బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశం
- దేవాలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి
- గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

## ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు మేలు

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,
- కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రారంభం
- 8 ఎకరాల పొలంలో ఆయిల్ పామ్ సాగుకు ముందుకు..
- తన కోటా నుంచి మరో రూ. 5 లక్షలు
- అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం వల్ల వంటనూనెల దిగుమతులు కష్టతరమై ధరలు పెరిగాయి




## భద్రాద్రి రాముడిపై ఆన.. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే

### తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ తెలంగాణ వాణి)
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని చెప్పారు. అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 182కి.. లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కి పెరుగుతాయని చెప్పారు. 2029 మే-జూన్‌లో శాసనసభ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. 182 స్థానాల్లో 117 సీట్లకు పైగా గెలుస్తామని.. ఇది భద్రాచలం రాముడిపై ఆన అని రేవంత్ వ్యాఖ్యానించారు. రైతుభరోసా తుది విడత సాయం పంపిణీ సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్, భాజపాపై విమర్శలు చేశారు. "ఇక్కడి ప్రజలను చూస్తే నా గుండె పులకిస్తోంది. రాజకీయంగా నాకు పాలమూరు ప్రాణం. నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పనిచేసింది. నేడు వరి కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నాం. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారు. నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారు. ఉచిత కరెంట్.. కాంగ్రెస్ పేటెంట్ రైట్. మా ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు రూ.1.70లక్షల కోట్లు ఖర్చు చేశాం" అని రేవంత్ అన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశ్రమించరని రేవంత్‌రెడ్డి అన్నారు. "గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో వస్తున్నారని కొందరు చెప్పారు. వాళ్లని ఎలా ఎదుర్కోగలరని ప్రశ్నించారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తోందని ఆనాడే చెప్పా. ఎన్నికల్లో మాకు 64 సీట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో మరో 2 గెలిచాం. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లోనూ గుండు సున్నా తప్పదని చేవెళ్ల సభలో చెప్పా. అన్ని ఎన్నికల్లోనూ నేను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారు. ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫాంహౌస్‌కి పరిమితం చేశాం. కౌరవ వంశాన్ని తెలంగాణ గడ్డ నుంచి తొలగిస్తాం. కాసుకో కేసీఆర్.. నిన్ను, నీ బంధువులను, సర్వేలను ఓడిస్తాం. మిమ్మల్ని ఓడించేందుకు రోజూ 18 గంటలు పనిచేస్తాం. మోదీ, అమిత్‌షా ఇతర పార్టీలను లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌లను చీల్చారు.



- శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవు
- అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 182కి.
- లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కి పెరుగుతాయి
- 2029 మే-జూన్‌లో శాసనసభ ఎన్నికలు జరుగుతాయి
- 182 స్థానాల్లో 117 సీట్లకు పైగా గెలుస్తాం
- 'ఇక్కడి ప్రజలను చూస్తే నా గుండె పులకిస్తోంది.
- రాజకీయంగా నాకు పాలమూరు ప్రాణం.
- నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పనిచేసింది.
- కల్వకుంట్ల కుటుంబాన్ని పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశ్రమించరు
- వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తోందని ఆనాడే చెప్పా.
- ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫాంహౌస్‌కి పరిమితం చేశాం

## రాష్ట్రంలో పెరిగిన ఉష్ణోగ్రతలు



హైదరాబాద్ తెలంగాణ వాణి)
రాష్ట్రంలో పెద్దగా వర్షాలు లేక వాతావరణం వేడెక్కుతోంది. శుక్రవారం సాధారణం కన్నా 2.5 నుంచి 3.6 డిగ్రీల వరకు పెరిగాయి. వానాకాలంలో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతుంటాయి. కానీ వర్షాభావ పరిస్థితులతో వాతావరణంలో వేడి పెరిగింది. ఖమ్మంలో పగటిపూట 32.4 డిగ్రీలు నమోదు కావాల్సి ఉండగా 3.6 డిగ్రీలు పెరిగి 36 డిగ్రీలు నమోదయింది. నిజామాబాద్‌లో 31.9కి 3.5, హైదరాబాద్‌లో 31.5కి 3.4, ఆదిలాబాద్‌లో 32.1కి 3.2, రామగుండంలో 32.6కి 2.6 డిగ్రీలు పెరిగి 35.2 డిగ్రీల సెల్సియస్ నమోదయింది. ఇతర జిల్లాల్లోనూ ఉష్ణోగ్రతలు పెరిగాయి. తెలంగాణ నుంచి కర్ణాటక సమీపంలోని సముద్ర తీరానికి ఆనుకుని తూర్పు-మధ్య అరేబియా సముద్రం వరకు ఒక ద్రోణి కొనసాగుతున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. శని, ఆదివారాల్లో కొన్ని చోట్ల తేలికపాటి జల్లులు కురిసే అవకాశమున్నట్లు పేర్కొంది. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలో 4.2 సెం.మీ వర్షం కురిసింది. నల్గొండ జిల్లా త్రిపురారం మండలం కామారెడ్డి గూడెంలో 4, వేములపల్లిలో 3.2, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి.

## ఒవైసీ కళాశాల చెరువులో లేదని కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించే ప్రయత్నం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపే ప్రభుత్వం..
- అందరికీ స్పష్టంగా కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు చూడలేకపోతోంది?"
- కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు కంటి చూపు సమస్యా? లేక రాజకీయ సంకల్పం లోపించిందా?
- ప్రతి బీజేపీ కార్యకర్త కాంగ్రెస్ నాయకుల కోసం ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించాలి
- చెరువుల పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి
- కాంగ్రెస్ రాజకీయ అవసరాలకు అనుగుణంగానే ఎఫ్‌ఎల్ గీతలు



## రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



- రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీరు,
- రైతుల ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం
- రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ
- దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయి
- గత ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరాకు రూ.5వేలే ఇచ్చేది.
- ఇప్పటికే మహిళలకు రూ.67 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం.
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ తెలంగాణ వాణి)
ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో మె మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి మెగా రైతు మేళాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీరు, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ యాంత్రీకరణ, మార్క్‌ఫెడ్ కార్యకలాపాల బలోపేతానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రజాభవన్ ముట్టడి

హైదరాబాద్: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ నాయకులు ప్రజాభవన్‌ను ముట్టడించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలంటూ వామపక్ష విద్యార్థి సంఘాల బంద్‌లో భాగంగా ప్రజాభవన్ వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవటం లేదని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆయన ఆడుకుంటున్నారని ధర్నాకు దిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల సహా... ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల కట్టడికి చట్టం తేవాలని డిమాండ్ చేశారు.






## నాకు తెలంగాణే ఫస్ట్.. ఆ తర్వాతే పార్టీ

- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్
- వర్షాకాలం పంటలకు నీళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు
- ఎస్ఆర్ఎస్పీ కాల్వల కింద.. బోర్లు, బావులు లేకుండా పూర్తి స్థాయిలో వ్యవసాయం చేయడం సాధ్యం కాదు
- కాళేశ్వరంతోనే సంపూర్ణంగా రెండు పంటలు..

## బీఆర్ఎస్‌పై కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది

- మంత్రి కొండా సురేఖ- ఎమ్మెల్యే కడియం, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తాం
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్
- హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు?
- ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజెక్టే కుంగింది.
- దాని గురించి ఏం చెప్పాలి. పదేళ్లు మంత్రిగా ఉంటూ ఏం చేశారు?..





## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తిన వర్షాలు..

- నదులు, వాగులు ప్రమాదకరస్థాయిలో ప్రవహం
- ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 160 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదు
- సూరత్‌లో రహదారులు జలమయమం
- చార్‌ధామ్ యాత్రకు కొన్ని గంటలపాటు అంతరాయం

## సర్ ప్రక్రియపై అశ్వారావుపేటలో వివాదం

**బిఎల్ఓ ల తీరుపై ఓటర్ల అసంతృప్తి.. భర్తల జోక్యంపై ఆరోపణలు**

**దరఖాస్తులు అందక ఆందోళన**




**అశ్వారావుపేట ఆర్సీ, జూలై 9 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియపై పలువురు ఓటర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు అందజేయాల్సిన బూత్ లెవల్ అధికారులు (బీూలు) ప్రజలను తమ ఇళ్లకే పిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే అధికారిక విధుల్లో లేని వ్యక్తులు ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓటర్ల కథనం ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో బీూలు ఇంటింటికీ వెళ్లకుండా ఫోన్ చేసి తమ నివాసానికి వచ్చి సర్ దరఖాస్తులు తీసుకెళ్లాలని సూచిస్తున్నారని చెబుతున్నారు. దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరికొన్ని ప్రాంతాల్లో బీూల భర్తలే ఓటర్లకు ఫోన్ చేసి "అప్లికేషన్ వెంటనే తీసుకోండి, లేకపోతే ఓటు తొలగిపోతుంది", "మీకు రెండు ఓట్లు ఉన్నాయి" వంటి వ్యాఖ్యలు చేస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యులందరి ఆధార్ ప్రతులు, ఫోటోలు తీసుకురావాలని, ఒకరితోనే అందరి తరపున సంతకాలు చేయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అధికారిక బాధ్యతలు లేని వ్యక్తులు ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడంపై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఇంకా మండలంలోని పలు వార్డుల్లో ా×= దరఖాస్తులు అందకపోవడంతో ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో తమ ఓటు హక్కుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతాయోనన్న ఆందోళన నెలకొంది.ఈ అంశాలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన లేదని పలువురు ఓటర్లు చెబుతున్నారు. అయితే కార్యాలయాల్లోని కొందరు సిబ్బంది "బీూల భర్తలు సపోర్ట్ స్టాఫ్‌గా సహాయం చేస్తున్నారు" అని చెబుతున్నట్లు సమాచారం. దీనిపై అధికారిక స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.అవసరమైతే ఎన్నికల శాఖ నియమించిన అధికారిక సపోర్ట్ సిబ్బందిని వినియోగించి ప్రతి ఇంటికీ దరఖాస్తులు అందించి, ఫారాలు సక్రమంగా నింపేలా అవగాహన కల్పించాలని స్థానికులు సూచిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత ఎన్నికల అధికారులు స్పందించకపోవడం గమనర్హం. ప్రజలు వ్యక్తం చేసిన సందేహాలు, ఫిర్యాదులపై విచారణ జరిపి, ా×= ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ప్రతి అర్హ ఓటరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అదుపుతప్పిన కారు ముగ్గురికి గాయాలు





**శంకరపట్నం:జూన్ 10 (తెలంగాణ వాణి)**
మండ లంలోని మెట్పల్లి గ్రామ పరిధిలోని వెంకటేశ్వరపల్లిలో ఓ కారు అదుపుతప్పి ప్రహరీ గోడ పైకి దూసుకెళ్లి ముగ్గురు గాయాల పాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వీణవంక మండలం గన్ముకుల గ్రామా నికి చెందిన ఓ కుటుంబం హుజురాబాద్ కి బయలు దేరింది.కాగా మార్గ మధ్యలో మెట్పల్లి గ్రామ పరిధిలోని వెంకటేశ్వర పల్లికి చేరుకోగానే కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇంటి ప్రహరీ గౌడ పైకి దూసుకెళ్లి నిలిచి పోయింది.ఈ ఘటనలో కంది రమణారెడ్డికి స్వల్ప గాయా లు కాగా శ్రావణపల్లి రమ్య, అన్విక్ లకు తలకు,సము ద్రాల అర్చనకు స్వల్ప గాయాలు కాగా కారు ముందు భాగము కుడివైపు ఎక్కువగా దెబ్బతింది.జరిగిన ఘటనపై స్థానికుల సమా చారం మేరకు 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి,పైలెట్ కె.వి రెడ్డిలు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించినట్లుగా తెలిపారు.

## కొల్చారంలో... కోతుల బెడద

**అంగన్వాడీ టీచర్ మృతితో ప్రజల్లో ఆందోళన**

**కొల్చారం:జులై 10 (తెలంగాణ వాణి)**
మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని పోతన శెట్టిపల్లి చౌరస్తా పరిసరాల్లో కోతుల బెడద రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతోంది.స్థాని కుల కథనం ప్రకారం,అప్పా జీపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ పద్మ మరణం అనంతరం గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.గ్రామస్తుల ఆరోపణల ప్రకారం,కోతుల బెడదపై ఎన్నిసార్లు ఫిర్యా దులు చేసినా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధు లు,గ్రామ పంచాయతీలు తగిన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పిల్లలు,మహిళలు,వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం,రోడ్డుపై వెళ్లే వారిపై దాడి చేయడం వంటి ఘటనలు తరచూ జరుగు తున్నాయని స్థానికులు చెబుతున్నారు.
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? కోతుల నివారణకు శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? అని గ్రామస్తులు ప్రశ్నిస్తు న్నారు.కోతుల సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రజల భద్రతకు చర్యలు చేపట్టాలని స్థానికులు ప్రభుత్వం,అటవీ శాఖ మరియు జిల్లా అధికారు లను కోరుతున్నారు.

## రైతు ఆశీర్వాద సభను వీక్షించిన నాయకులు

**శంకరపట్నం:జూన్ 10 (తెలంగాణ వాణి)**



రైతు భరోసా నిధుల ముగింపు సభ శుక్రవారం ఖమ్మం జిల్లా మత్కేపల్లి గ్రామంలో జరిగింది.ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరు అయిన కార్యక్రమాన్ని రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం జరిగింది. కాగా శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి జి వెంకటేష్ ఆధ్వ ర్యంలో మండలంలోని ప్రాథ మిక వ్యవసాయ పరపతి సహకార సంఘం రైతులు, చైర్మన్లు,సంఘ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు వీక్షిం చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకొని రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, గద్దపాక,మెట్పల్లి పిఏసిఎస్ లో చైర్మన్లు గోపగోని బసవయ్య,గాజుల మహేష్, తాడికల్ సంఘం సభ్యులు కళ్ళేపెల్లి రాజయ్య,కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు తుమ్మటి రాజిరెడ్డి,మండల సీనియర్ నాయకులు ఉప్పుగల మల్లారెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపా ధ్యక్షుడు ఎండి షారుక్,వ్యవ సాయ శాఖ విస్తరణ అధికా రులు,రైతులు కొత్తపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌ను తెలంగాణలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి
- ఆయిల్ ఫామ్ సాగు పెంచే గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకాలు
- టామ్ కాం ద్వారా విదేశాల్లో లక్షల జీతాలతో ఉద్యోగాలు
- నైపుణ్యాలు సాధించి యువత ఉద్యోగాలు సాధించాలి
- ఏటీసీలతో యువతకు ఉజ్వల భవిష్యత్ 45.15 కోట్ల రూపాయలతో హుస్నాబాద్ లో ఏటీసీ కి భూమిపూజ





**హుస్నాబాద్:జూలై 10 (తెలంగాణ వాణి ప్రతినిది)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి పాల్గొన్నారు. జనగామ గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం,తోటపల్లి గ్రామం లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణా నికి భూమిపూజ,టామ్‌కాం ఆధ్వర్యంలో మెగా విదేశీ ఉద్యోగ మేళా,ఉమ్మాపూర్ లో శాతవాహన యూనివర్సి టీ ఇంజనీరింగ్ కళాశాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూ,హుస్నాబాద్ ప్రాంత రైతుల ఆదాయం పెంచేందు కు ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తున్నా మని తెలిపారు.జిల్లాలో 50 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందన్నా రు.5 ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు ఆయిల్ పామ్ వంటి దీర్ఘకాలిక,లాభదాయక పంటల వైపు మొగ్గు చూపా లని సూచించారు.ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని, నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు.నర్మేటలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉండటంతో రైతులకు మార్కెటింగ్ సమస్య ఉండదని వివరించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి ప్రకటిం చారు.చిన్న గ్రామాల్లో 100 ఎకరాలకు పైగా,పెద్ద గ్రామా ల్లో 200 ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు జరిగితే వరుసగా రూ.5 లక్షలు, రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహక నిధులు అందజేస్తామని తెలిపారు. హుస్నాబాద్‌లో రూ.45.15 కోట్ల వ్యయంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నా రు.టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రం ద్వారా యువతకు రోబోటిక్స్, 3డీ ప్రింటింగ్,ఇండస్ట్రియల్ ఆటోమేషన్,ఎలక్ట్రిక్ వెహికల్స్,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్రొడక్ట్ డిజైన్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందుతుంద ని తెలిపారు.ఒక్కో శిక్షణార్థికి నెలకు రూ.2 వేల స్టైపెండ్ కూడా ప్రభుత్వం అందిస్తోంద న్నారు.హుస్నాబాద్‌ను వెనుకబడిన ప్రాంతంగా కాకుండా విద్య,వైద్యం, పర్యాటకం,పరిశ్రమలు,నైపు ణ్యాభివృద్ధి రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్ద డమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.250 పడకల ఆసుపత్రి,పీజీ మెడికల్ కాలేజీ,నాలుగు లైన్ల రహదారి,అర్బన్ ఫారెస్ట్ పార్క్,ఎల్లమ్మ చెరువు పర్యాటక అభివృద్ధి, ఇండస్ట్రియల్ పార్క్ వంటి అనేక ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు.టామ్‌కాం ఆధ్వ ర్యంలో నిర్వహించిన మెగా విదేశీ ఉద్యోగ మేళాకు సుమారు 1,500 మంది నిరుద్యోగ యువత నమోదు చేసుకోవడం సంతోషకరమని మంత్రి అన్నారు.ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తూ,స్థానిక యువత ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జర్మనీ సహా పలు దేశాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని,హుస్నాబాద్‌లో జర్మన్ భాషా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జర్మన్ భాష నేర్చుకునే యువతకు వ్యక్తిగతంగా నెలకు రూ.1,000 స్టైపెండ్ అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించా రు.వ్యవసాయ పనిముట్ల తయారీ,ఎంఎస్ఎంఈ రంగాల్లో కూడా ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించి యువతను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు.హుస్నాబాద్‌లో డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వా న్ని కోరినట్లు చెప్పారు.ఉమ్మాపూర్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి భూమిపూజ చేయడం ఆనందదాయకమని మంత్రి అన్నారు.ఏడాది వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు.విద్యార్థుల హాస్టల్ నిర్మాణానికి రూ.15 కోట్ల పరిపాలనా అనుమ తులు మంజూరయ్యాయని, త్వరలోనే శంకుస్థాపన నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హుస్నాబాద్ ప్రాంతానికి ఇంజనీరింగ్ కళాశాల,లా కళాశాల,ఫార్మసీ కళాశాల వంటి విద్యాసంస్థలు మంజూ రు చేశామని,విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు,సైకిళ్లు వంటి సౌకర్యాలు కల్పిస్తూ నాణ్య మైన ఉన్నత విద్య అందిస్తు న్నామని పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి ప్రభుత్వం రూ.220 కోట్లు కేటాయించిం దని,రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,రైతులు, యువత,విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసే దిశగా అభివృద్ధి కార్యక్రమా లు మరింత వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొంటూ,టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో రూ.4 వేల కోట్లకు పైగా వ్యయంతో 119 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు.ఈ కేంద్రాల్లో రోబోటిక్స్,3డీ ప్రింటింగ్,ఈవీ మెయింటెనెన్స్,ఇండస్ట్రియ ల్ ఆటోమేషన్,డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆధునిక కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించా రు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఏటీసీ లలో శిక్షణ పొందే ప్రతి విద్యార్థికి నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తు న్నామని తెలిపారు.అలాగే జర్మన్ భాష నేర్చుకునే యువతకు ప్రత్యేక ప్రోత్సాహ కాలు కల్పిస్తూ విదేశీ ఉపాధికి సిద్ధం చేస్తున్నామని చెప్పారు. టామ్‌కాం ద్వారా రాష్ట్ర యువతకు దేశ,విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తు న్నామని,ఇందుకోసం ప్రభు త్వం రూ.90 కోట్ల బడ్జెట్ కేటాయించిందని తెలిపారు. విదేశాల్లో లక్షల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయ ని,యువత నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం పెంపొందిం చుకుని ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లక్షకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ కార్యక్ర మాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కావడం ఈ ప్రాంత విద్యార్థులకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. కళాశాల హాస్టల్ నిర్మాణం, ఆధునిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హుస్నాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని,ఇక్కడి నుంచి శిక్షణ పొందిన యువత ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు సాధించాలని మంత్రి వివేక్ వెంకట్ స్వామి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,ఉపాధి శిక్షణ శాఖ డైరెక్టర్ క్రాంతి వెస్లీ,సిపి రష్మీ పెరుమాళ్, ఆడిషన్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్,మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ,,మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ బంక చందు,కౌన్సిలర్ లు ,సర్పంచ్ లు ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.

# ముంబైలో కాక్రోచ్ల నిరసన, అరెస్టు,విడుదల

**ముంబై (తెలంగాణ వాణి)**
ఎన్.టి.ఏ,విద్యార్థి వ్యతిరేక విద్యా విధానాల వల్ల జరిగిన అమాయక 22పిల్లల సంస్థాగత హత్య లకు వ్యతిరేకంగా ముంబై లేచింది.పలు ప్రగతిశీల సంస్థలతో ఏర్పడిన ముంబై ఏగెస్ట్ సప్రెషన్ ఆఫ్ స్టూడెంట్స్ (మాస్) ఆధ్వర్యంలో శుక్ర వారం ముంబై యూనివర్సిటీ కలినా క్యాంపస్ గేట్ వద్ద నిరసన నిర్వహించారు. ప్రదర్శనలో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి, ఎన్.టి.ఏ,ఎన్.ఇ.పి- 2020 రద్దు చేయాలి,కెజి నుంచి పిజి వరకు అందరికీ ఉచిత, సమాన,నాణ్యమైన శాస్త్రీయ విద్య కావాలి,విద్య కోసం కేంద్ర బడ్జెట్‌లో 10% కేటా యించాలి,విద్యార్థుల ఆత్మ హత్యలపై పార్లమెంటరీ కమిటీని




ఏర్పాటు చేయాలి, బాధిత కుటుంబాలకు సంక్షే మ పథకాన్ని ప్రవేశపెట్టాలి, మహారాష్ట్రంతటా పాఠశాలల విలీనాలను రద్దు చేయాలం టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.క్యాంపస్ వద్ద ఆందోళన కారులను ముంబై పోలీసులు చుట్టు ముట్టి,ఆడ విద్యార్థులతో సహా నిర్బంధించారు.ఏఐ ఎస్ఎఫ్, సత్యశోధక్,దిశా, ఆమ్చీ పఢాయి ఆమ్చీ లడాయి,ఎస్ఎఫ్ఐ వంటి సంస్థలకు చెందిన 12మంది విద్యార్థులను అరెస్ట్ చేశారు. ఈ బెదిరింపులకు లొంగ కుండా,అరెస్టైన పిల్లలు బి.కె.సి పోలీస్ స్టేషన్ లోపల నిరసన తెల్పారు.విడుదల అనంతరం స్టేషన్ బయట అనేక స్టూడెంట్స్ వారికి సంఘీభావం తెల్పారు. నిరసనలో అమీర్ ఖాజీ (ఏఐఎస్ఎఫ్),స్వస్తిక్ చౌవాన్,గౌరవ్ ఖైరె,నివృత్తి, తేజస్,రక్షందా (దిశ),లత, సోహం,రాహుల్,తర్బెజ్, సిద్ధార్థ్ పాల్గొన్నారు.

# జూలై 24 నాటికి 100 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

- భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్ పవన్ కుమార్ శర్మ
- ఎస్ఐఆర్ కార్యక్రమానికి కలెక్టర్లు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రతి రోజు ఐదుగురు బీఎల్‌వోలకు ఫోన్ చేసి పురోగతి సమీక్షించాలి
- డిజిటలైజేషన్ ప్రారంభిం చని బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- ప్రతి జిల్లాలో కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలి:రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.
- ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి







**కరీంనగర్:జులై 10(తెలంగాణ వాణి ప్రతినిది)**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్య క్రమంలో భాగంగా జూలై 24 నాటికి ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్. పవన్ కుమార్ శర్మ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావే శంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని ఆయన సమీక్షిం చారు.హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి సుదర్శన్ రెడ్డి పాల్గొనగా కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,హుజురా బాద్ ఆర్డీవో జల కుమారి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడు తూ,,రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 22 శాతం ఎన్యూ మరేషన్ ఫారాలు మాత్రమే డిజిటలైజ్ అయ్యాయని తెలిపారు.ఇప్పటికే గడువులో సగం సమయం పూర్తయిన నేపథ్యంలో మిగిలిన 14 రోజుల్లోనే డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఇకపై ప్రతి రోజూ కనీసం 8 శాతం చొప్పున డిజిటలైజేషన్ జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
మేడ్చల్,హైదరాబాద్,రంగా రెడ్డి జిల్లాల్లో డిజిటలైజేషన్ పురోగతి చాలా తక్కువగా ఉందని పేర్కొంటూ,ఇంకా పంపిణీ చేయాల్సిన ఎన్యూ మరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేయాలని,అవసరమై న చోట వాలంటీర్ల సహకారం వినియోగించుకోవాలని సూచించారు.పంపిణీ చేసిన ప్రతి ఎన్యూ మరేషన్ ఫారాన్ని తిరిగి ఓటర్ల నుంచి సేకరించి డిజిటలైజ్ చేయడం అధికా రుల బాధ్యతేనని తెలిపారు. అనేక మంది బీఎల్‌వోలు ఇప్పటి వరకు ఒక్క ఫారాన్ని కూడా డిజిటలైజ్ చేయలేదని, అలాంటి బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించి వారి పనితీ రును మెరుగుపర్చాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి ఇతర కార్యక్రమాల కంటే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల ని జిల్లా కలెక్టర్లకు సూచించా రు.ప్రతి రోజు యాదృచ్ఛికంగా ఐదుగురు బీఎల్‌వోలకు ఫోన్ చేసి వారి పురోగతిని తెలుసు కోవాలని,దీంతో పనిలో వేగం పెరుగుతుందని అన్నారు.
పనితీరు బలహీనంగా ఉన్న బీఎల్‌వోలకు ఇతర అధికారు లు,సూపర్‌వైజర్లు,వాలంటీర్ల ద్వారా అవసరమైన సహకా రం అందించాలని సూచిం చారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను నిబంధ నల ప్రకారం సమర్థవంతంగా చేపట్టాలని,1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపా దనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.కొన్ని జిల్లాలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో మంచి పురోగ తి సాధిస్తున్నాయని అభినం దించారు.ఇదే స్ఫూర్తితో అన్ని జిల్లాలు లక్ష్య సాధనలో ముం దుండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా 99.6 శాతం మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిం దని,ఇప్పటివరకు 21.94 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. వికారాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల్లో ఇంకా మూడు వేలకుపైగా ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయాల్సి ఉంద న్నారు.పట్టణ ప్రాంతాల్లో డిజిటలై జేషన్ శాతం తక్కువగా నమోదవుతోందని పేర్కొన్న ఆయన, తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లా కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోల వారీగా సమీక్షలు నిర్వహించాలని,ఎన్నికల నమోదు అధికారులు సూపర్‌వైజర్లు,బీఎల్‌వోల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచిం చారు.వీడియో కాన్ఫరెన్స్ అనంత రం అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఎన్యూమ రేషన్ ఫారాల పంపిణీ, సేకరణ,డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిజిటలైజేషన్‌లో వెనుక బడిన బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని, అవసరమైన చోట అదనపు సిబ్బంది సహకారం అందించి లక్ష్య సాధనకు కృషి చేయాల ని సూచించారు.

## ఉత్తమ సేవలకు సత్కారం



**వనపర్తి : జులై 10, (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో దాదాపు మూడు సంవత్సరాల పాటుణ. అదనపు విధులతో సేవలందించిన ఉపాధ్యాయులను సాహితీ కళా వేదిక ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్య బోధనలోనే గాక జిల్లా విద్యా శాఖలోని అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించిన బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించగలరని నిరూపించడం అభినందనీయం అన్నారు.జిల్లా విద్యాశాఖలో జిసిడిఒ విధులు నిర్వహించిన శుభలక్ష్మిని,కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహించిన యుగంధర్ ను కళావేదిక సభ్యులు శాలువ జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.తమ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరితో స్నేహంగా ఉంటూ వారందించిన ఉత్తమ సేవలను శంకర్ గౌడ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు కందూరు నారాయణ రెడ్డి,బైరోజు చంద్ర శేఖర్,ఎంఎ సత్తార్,దేశి రాములు యాదవ్, ఆర్డీఎస్ సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్, బండారు శ్రీనివాస్,నాగరాజు, డా.కంటే నిరంజనయ్య,జితేందర్, భాస్కర్, రామ్ రెడ్డి,శ్రీ లక్ష్మీ, మద్దిలేటి,కృష్ణవేణి, శోభ, నుస్రత్, తభసుం,శైలజ, పుష్పాలత,హేమలత, పాల్గొన్నారు.

## అన్నమే పరబ్రహ్మం పడగరాయగుట్టలో మహా అన్నదాన కార్యక్రమం

**హుజూర్ నగర్ జూలై 10 (తెలంగాణ వాణి)**



హుజూర్ నగర్ పట్టణానికి అతి సమీపాన స్వయంభుగా వెలిసిన స్వామి పడకరాయి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి . "ఆ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండగ ఎంత సుందరంగా బ్రహ్మోత్సవాలు" ముగించుకొని మరల స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు అన్నదానం దాత 'బాచి మంచి రాజ్యలక్ష్మి వారి కుమారుడు 'హుజూర్ నగర్ వాస్తవ్యులు . వీరపల్లి రామారావు. వెంకట్రామ దంపతులు ఎర్రవరం వాస్తవ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ స్వామివారి సన్నిధిలో కనీవిని ఎరుగని రీతిలో బ్రహ్మోత్సవాలు జరిగాయని అనేక రూపాలుగా దాతలు సహకరించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి గురునాథం శంకరమ్మ కోటేశ్వరరావు అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి అందజేత

**చౌటుప్పల్, జులై 10(తెలంగాణ వాణి ప్రతినిధి)**

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామానికి చెందిన బండారి ఆకాష్ అనారోగ్యంతో బాధపడుతున్న దృశ్య హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్ లో వైద్య ఖర్చుల నిమిత్తం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో శుక్రవారం బండారి ఆకాష్ కి నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మరియు వార్డు మెంబర్ సుక్క రవీందర్ ,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్, వార్డు మెంబర్ షేక్ అంజుం అంజద్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శివ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పక్కిర్ ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్కాజిగిరి నర్సింహ,దౌడి వెంకటేష్,బుర్ర శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల నూతన ఎస్ఐని సన్మానించిన విలేకరులు



**చిలుకూరు జూలై 10:( తెలంగాణ వాణి జిల్లా బ్యూరో )**

చిలుకూరు మండల విలేఖరుల ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా సంబంధించిన జర్నలిస్టులు మంగళవారం చిలుకూరు పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బండి మోహన్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్ఐ, బండి మోహన్ బాబు మాట్లాడుతూ, ప్రజా రక్షణతో పాటు వారి సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడం పోలీసుల ప్రథమ కర్తవ్యమని, అదేవిధంగా పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు జరిగే న్యాయం ద్వారానే పోలీసులకు గుర్తింపు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల విలేఖరులు కందుకూరి వంశీ కృష్ణ (జనం సాక్షి), (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో దొంతగాని సైదులు) కాంపాటి శ్రీనివాసరావు(వుదయం),షేక్ మీరా సాహేబ్ (ప్రజావాణి),కృష్ణ మూర్తి (విజన్ ఆంధ్ర), మల్లెపంగు ఉపేందర్(ప్రజా పక్షం), ముక్క వెంకన్న(నేటి సాక్షి)తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

### వనపర్తి డిపో మేనేజర్ కి టిడబ్ల్యూజేఎఫ్ బృందం వినతి

**వనపర్తి : జులై 10, (తెలంగాణ వాణి ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మాదిరిగానే జర్నలిస్టులకు కూడా తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ వినతిపత్రాన్ని స్వీకరించి, ఈ ప్రతిపాదనను రాష్ట్ర స్థాయి ఆర్టీసీ ఉన్నతాధికారులకు పంపిస్తానని, అలాగే తనకు అవకాశం లభించే సమీక్ష సమావేశంలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఆర్థిక కార్యదర్శి పవన్ కుమార్, రాష్ట్ర స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు నిరంజన్, ఉపాధ్యక్షులు ఎర్రమన్ను బాలరాజ్, బలముకుందం, శివన్న యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివశంకర్ పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదు.

- **వామపక్ష విద్యార్థి సంఘాల ర్యాలీ, రాస్తారోకో.**
- **-హన్మకొండ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం.**

**హనుమకొండ జూలై 10 (తెలంగాణ వాణి టౌన్)**



తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, విద్య రంగాభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించడం చేతగాక పోతే తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు.హన్మకొండ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పూర్తిగా విజయవంతం అయింది. జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించగా,ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించాయి. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కాకతీయ యూనివర్సిటీ ఎస్.డి. ఎల్.సి.ఇ. జంక్షన్ నుండి వందలాది మంది విద్యార్థులతో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులతో భారీ ర్యాలీ తీసి,మర్కాజి స్కూల్ సెంటర్ లోని మెయిన్ రోడ్డు పై గంట సేపు రాస్తారోకో నిర్వహించగా పోలీసులు వచ్చి విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి బలవంతంగా హన్మకొండ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా బాధ్యులు భాష బోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), మంద శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ), బి.నరసింహారావు(పి.డి.ఎస్.యు), మాస్ సావిత్రి (ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్), మర్రి మహేష్ (పి.డి.ఎస్.యు), రోహిత్ (ఏ.ఐ.ఎస్.బి), వెంకటేష్ (ఎ.ఐ.డి.ఎస్.ఓ)లు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేతల ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమకోని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టాన్ని రూపొందించాలని, తక్షణమే పెండింగ్ లో ఉన్న 9వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్పత్ సౌకర్యం కల్పించాలని, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించి, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ బిసి ఎస్ఎంఎస్ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో అన్ని విద్యార్థి సంఘాలు సంఘటితమై పెద్ద ఎత్తున ఉద్యమించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరీ ప్రణీత్,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వంగేటి మోహన్,ఎ.ఐ.ఎస్.బి జిల్లా నాయకులు మిస్బా, తాజుద్దీన్, సమీర్,పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వంశీ, కార్తీక్, ఏ.ఐ.డి.ఎస్.ఓ. జిల్లా నాయకులు మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**

**వనపర్తి : జులై 10, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**



గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించి, గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని, చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, మంజూరైన నిధులతో పూర్తయిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి జిపి యాప్ లో ప్రొఫైల్స్ అప్డేట్ చేసి ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి, పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యం మవుతుందన్నారు. వీబీ జి రామ్ జీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి పని దినాలు కల్పించాలని, తద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అన్ని కార్యక్రమాలు అమలు జరిగేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకొని ఎన్యుమరేషన్ ఫారంలను పూరించడం, ఆన్లైన్ చేయడం వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీపీవో రఘునాథ్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రావ్య, ఇతర అధికారులు, ఎంపీడీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ యాస భాషతో కూడిన సినిమా "మారెమ్మ"ను ఆశీర్వదించండి

**- నిర్మాత బండారు మయూరి రెడ్డి**

**చౌటుప్పల్,జులై 10(తెలంగాణ వాణి ప్రతినిధి)**



చౌటుప్పల్ పట్టణ లోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం లక్కారం లోని వీవీఎం గార్డెన్ లో "మారెమ్మ" సినిమా ప్రమోషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్ర నిర్మాత బండారు మయూర్ రెడ్డి , కో-ప్రొడ్యూసర్ కుషాల్ రెడ్డి , చిత్ర కథానాయకుడు మాధవ్ భూపతి రాజు, కథానాయిక దీప బాలు పాల్గొని చిత్ర విశేషాలను ప్రేక్షకులతో పంచుకున్నారు. చిత్ర నిర్మాత బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ "మారెమ్మ" చిత్రం తెలంగాణ ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గ్రామదేవత మారెమ్మ తల్లి మహిమను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా ఎంతో శ్రద్ధతో రూపొందించామని తెలిపారు. ఈ చిత్రం ప్రతి గ్రామం యొక్క సంస్కృతి, సంప్రదాయాలను ప్రేక్షకులకు దగ్గర చేసే ప్రయత్నమని గ్రామాలలో కొలువై ఉన్న గ్రామదేవతల ఆరాధన, వాటి విశిష్టతను క్లుప్తంగా హృద్యంగా ఈ చిత్రంలో చూపించామని వివరించారు. ప్రతి కుటుంబం ఈ చిత్రాన్ని థియేటర్లలో వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు. హీరో మాధవ్ భూపతి రాజు మాట్లాడుతూ నా మొదటి సినిమా మారెమ్మ సినిమా కావడం చాలా సంతోషంగా ఉందని "మారెమ్మ" చిత్రం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే విధంగా రూపొందిందని ప్రేక్షకుల ఆశీర్వాదాలతో ఈ చిత్రం ఘనవిజయం సాధిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరూ థియేటర్లలో వీక్షించి చిత్రాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి జూనియర్ కరస్పాండెంట్ భీమిలి సుభాష్ రెడ్డి, చిత్ర నిర్మాత బండారు మయూర్ రెడ్డి , కో ప్రొడ్యూసర్ కుషాల్ రెడ్డి, డైరెక్టర్ మంచాల నాగరాజు, హీరో మాధవ్ భూపతి రాజు, హీరోయిన్ దీప బాలు, నటీనటులు మరియు శ్రీ గాయత్రీ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 30 నెలల్లో రూ.2,147 కోట్ల అభివృద్ధి పనులు

- **13,167 మంది లబ్ధిదారులకు రూ.79.89 కోట్ల ఆర్థిక సాయం**
- **ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**
- **17వ విడత సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**
- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి : జులై 10, (తెలంగాణ వాణి ప్రతినిధి)**






గత 30 నెలల కాలంలో వనపర్తి నియోజకవర్గంలో రూ.2,147 కోట్ల విలువైన అభివృద్ధి పనులను చేపట్టి అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 17వ విడత ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్), కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తాను ప్రజల పెద్ద జీతగాడిలా పనిచేస్తున్నానని, గ్రామాలు--పట్టణాల సమగ్రాభివృద్ధితో పాటు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, దివ్యాంగులు, పేద కుటుంబాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక విప్లవాత్మక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్య సేవల బలోపేతం, మహిళా సంఘాలకు చేయూత, ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొస్తున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు.ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించేలా ఫోన్ ట్యాపింగ్ వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, సొంత చెల్లి ఫోన్ టాపింగ్ చేయడం లాంటి చర్యలు అత్యంత సిగ్గుచేటని అన్నారు.బీఆర్ఎస్ పాలనలో అవినీతి, భూకబ్జాలు, అధికార దుర్వినియోగం పెరిగిపోవడంతో ప్రజలే ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఇంటికి పంపించారని పేర్కొన్నారు.దేశం కోసం, రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ, రాష్ట్ర అభివృద్ధిలోనూ కాంగ్రెస్ పాత్ర చిరస్మరణీయమని చెప్పారు.వనపర్తిలో గతంలో నియంతృత్వ ధోరణితో పాలన సాగిందని, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు సైతం సులభంగా కలిసే అవకాశం లేకుండా వ్యవహరించారని విమర్శించారు.ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులనే ప్రజలు ఆదరిస్తారని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం తెలంగాణను భారీ అప్పులపాలు చేసిందని ఆరోపించిన ఎమ్మెల్యే, ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో పాటు సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని పురోగతి దిశగా నడిపిస్తోందన్నారు.తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వంటి మహనీయులను గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని పేర్కొన్నారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసే విమర్శలకు ముందు తమపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ, ఆధారరహిత వ్యాఖ్యలు చేసే నైతిక హక్కు వారికి లేదన్నారు.వనపర్తిలో సంక్షేమ పథకాల ద్వారా రూ.79.89 కోట్ల ఆర్థిక సహాయం,2026 జూలై 10 నాటికి వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 13,167 మంది లబ్ధిదారులకు రూ.79,89,25,560 విలువైన ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి**

తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఈ పథకం గొప్ప అండగా నిలుస్తోందన్నారు. ఇప్పటివరకు 7,371 మంది లబ్ధిదారులకు రూ.18,05,65,900 మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో గతంలో 7,088 మందికి రూ.17,01,11,800 అందగా, తాజాగా 283 మందికి రూ.1,04,54,100 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు చెప్పారు. కల్యాణలక్ష్మి -- షాదీ ముబారక్: పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొంటూ, ఇప్పటివరకు 5,385 మంది లబ్ధిదారులకు రూ.53,91,24,660 మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో 5,038 మందికి రూ.50,43,84,408 అందగా, తాజాగా 347 మందికి రూ.3,47,40,252 చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు. ఎల్ఓసీ అత్యవసర వైద్య చికిత్స అవసరమైన నిరుపేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స అందించేందుకు అమలు చేస్తున్న ఎల్ఓసీ పథకం కింద ఇప్పటివరకు 411 మంది లబ్ధిదారులకు రూ.7,92,35,000 విలువైన వైద్య సహాయం అందించినట్లు తెలిపారు.ఇందులో గతంలో 339 మందికి రూ.6,47,15,000, తాజాగా 72 మందికి రూ.1,45,20,000 మంజూరు చేసినట్లు వెల్లడించారు.వనపర్తి పట్టణం, వనపర్తి, పెద్దమందడి, ఖిల్లాఘనపురం, గోపాల్పేట, రేవల్లి, ఏదుల, శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సహాయం అందేలా కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అభివృద్ధి--సంక్షేమం రెండింటినీ సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తూ వనపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు యువకులు, మహిళలు మున్సిపల్ చైర్మన్లు,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు వైస్ చైర్మన్లు డైరెక్టర్లు మాజీ మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, సర్పంచులు మాజీ మాజీ సర్పంచ్లు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించిన వి సి



**హనుమకొండ, కాకతీయ యూనివర్సిటీ, తెలంగాణ వాణి 10/07/2026**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన విద్యార్థుల ఆధునిక మరుగుదొడ్లను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, కేయూ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడం విశ్వవిద్యాలయ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేలా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, కళాశాలల్లో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సహాయక రిజిస్టర్ శ్రీలత ,అధ్యాపకులు, కేయూ ఇంజనీర్ డాక్టర్ సత్యనారాయణ అధికారులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అతివలకు అద్భుతమైన డిజైన్లలో ఆభరణాలు

- నగర మేయర్ కూరగాయల ఉమారాణి
- జోయాలుక్కాస్ షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ఉత్సవం
- జూలై 10 నుండి జూలై 26 వరకు నిర్వహణ




**నిజామాబాద్ జూలై 10: (తెలంగాణ వాణి ప్రతినిధి)**



అతివలకు అద్భుతమైన డిజైన్లలో ఆభరణాలను ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జ్యువెలర్ జోయాలుక్కాస్ షో రూమ్ లో అందుబాటులో ఉంచడం ఆనందంగా ఉందని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. శుక్రవారం నగరంలోని జోయాలుక్కాస్ షో రూమ్ ఏర్పాటుచేసిన బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ నెల 10 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు నిజామాబాద్ షోరూమ్‌లో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో వినియోగదారులను మంత్రముగ్ధులను చేయడానికి సిద్ధంగా ఉందన్నారు .ఈ ప్రత్యేక ప్రదర్శన వజ్రాభరణాలలో కళాత్మకత, సొగసు, నవీనత యొక్క అసాధారణ వేడుకను వాగ్దానం చేస్తుందని .అద్భుతమైన వధువుల ఆభరణాల నుండి రోజువారీ ధరించడానికి చక్కటి సమకాలీన డిజైన్‌ల వరకు విభిన్నమైన శ్రేణిని కలిగి ఉన్న ఈ ప్రదర్శన, నిలిచే హస్తకళను ఆధునిక అభిరుచులను ఏకతాటిపైకి తీసుకువస్తుందన్నారు.. ఇవి అసాధారణమైన వివరాలను డిజైన్ శ్రేష్ఠతను ప్రతిబింబిస్తుంది, షో సమయంలో పరిమిత కాలం వరకు మాత్రమే లభిస్తాయన్నారు. తెలంగాణ జోన్ రీజినల్ మేనేజర్ సునీల్ మాట్లాడుతూ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో శ్రేష్ఠత పట్ల మా నిబద్ధతను సొగసు, వ్యక్తిత్వాన్ని ప్రతిధ్వనించే ఆభరణాలను సృష్టించాలనే అభిరుచిని చాటుతుంది. తెలంగాణా ఎల్లప్పుడూ ప్రత్యేకమైనది, వినియోగదారులకు ఈ ప్రత్యేకమైన సేకరణను అందించడం ఆనందంగా ఉంది, వారికి వజ్రాలను వాటి అత్యంత అద్భుతమైన రూపంలో అనుభవించే అవకాశాన్ని కల్పిస్తుందాన్నారు. ఈ ప్రదర్శన యొక్క ఆకర్షణకు తోడు, షో వ్యవధిలో లక్ష, అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఉచిత గోల్డ్ కాయిన్ అందిస్తుందని ఇది వేడుకను మరింత లాభదాయకంగా చేస్తుందన్నారు.

బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో జూలై 26 తేదీ వరకు జోయాలుక్కాస్ నిజామాబాద్ షోరూమ్‌లో ప్రత్యేకంగా జరుగుతుందన్నారు . నగల ప్రియులు,పోషకులు ఆకర్షణీయమైన వజ్రాల ప్రపంచంలో మునిగిపోవడానికి ఆహ్వానించబడతరని ఇక్కడ ప్రతి నగ లగ్జరీ, భావోద్వేగం శాశ్వత సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, జిజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, డాక్టర్ సుజాత, టి రాజరాజేశ్వరి, డాక్టర్ కాలె ఐశ్వర్య, గజవాడ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బోధన నైపుణ్యాలతో నాణ్యమైన విద్య అందించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జూలై 10 (తెలంగాణ వాణి):**

ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భౌతిక శాస్త్ర బోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, కృత్యాధార బోధన, ప్రయోగాల ద్వారా అభ్యసనాన్ని ఆసక్తికరంగా మార్చాలని సూచించారు. విద్యార్థులకు డిజిటల్ లిటరసీపై అవగాహన కల్పించడంతో పాటు సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టామని, ఈ కారణంగా ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల హాజరు పెంపు కోసం తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని, వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**ఎల్లారెడ్డి జులై 10 తెలంగాణ వాణి ప్రతినిధి**

మదన్ మోహన్ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎల్లారెడ్డి నియోజకవర్గం,రాజంపేట్ మండలం, అన్నారం గ్రామంలో జవీ=ఖీ ద్వారా 16 మంది లబ్ధిదారులకు రూ.4,24,000/- ఆర్థిక సహాయాన్ని అందించి పేద కుటుంబాలకు భరోసాగా నిలిచారు.

ప్రజాసేవే లక్ష్యం... పేదల సంక్షేమమే ధ్యేయం గా పనిచేస్తున్నారు.

# బదిలీపై వెళ్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ లలితకు ఘనంగా సత్కరించిన భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్.

**ఎల్లారెడ్డి జులై 10 తెలంగాణ వాణి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో గత 14 సంవత్సరాలుగా విధులు నిర్వహించి. మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి. హెల్త్ డిపార్ట్మెంట్ లలిత బదిలీపై వెళ్తున్నందుకు . హెల్త్ డిపార్ట్మెంట్ లలిత కి భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ సన్మానం చేయడం జరిగింది గ్రామంలో 14 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ లలిత సేవలు అభినందన నియమని గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామంలో. ఉంటూ ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు చెబుతూ గ్రామంలో ఒక అక్క చెల్లిగా ఉంటూ ప్రజలకు ఉత్తమ సేవలందించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆమెకు ఏఎన్ఎం సంగీత మరియు ఆశా వర్కర్లు సన్మానం చేయడం జరిగింది. గ్రామంలో చిన్నపిల్ల నుండి పెద్ద వాళ్ల వరకు హెల్త్ డిపార్ట్మెంట్ లలిత అంటే తెలియని వారే లేరు ఆమె చేసిన సేవలు భూంపల్లి గ్రామంలో గుర్తుండి పోతాయని గ్రామస్తులు అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆమె గ్రామంలో తిరుగుతూ. నీరు నిల్వ ఉండకూడదని. ఆరోగ్య సమస్యలు ఉంటే భూంపల్లి లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు ప్రతి బుధవారం రావాలని. ప్రతి ఒక్కరూ ఇంటిదగ్గర పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని. పిచ్చి మొక్కలు నీరు వంటివి నిల్వ ఉంచుకోకుండా ఎప్పటిదాప్పుడు శుభ్రపరుచుకోవాలని. డ్రైనేజీలు శుభ్రముంచాలని డ్రైనేజీల చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించాలని. మనం నీరు తాగే బిందెలపై ముతలు ఉంచుకోవాలని. ఆరుబయట మలవిసర్జన చేయకూడదని. చేతులు ప్రతిరోజు శుభ్రంగా కడుక్కోవాలని. మనం వండుకున్న ఆహారంపై ఈగలు వాలకుండా చూసుకోవాలని. ఆమె చేసిన ఈ సూచనలు ప్రతి ఒక్కరు గ్రామంలో పాటిస్తున్నారు. గ్రామంలో ఒక చాకలి ఐలమ్మ రాణి రుద్రమదేవి లాంటి. స్ఫూర్తితో గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇలాంటి సూచనలు చేయడం పట్ల హెల్త్ డిపార్ట్మెంట్ లలిత ను గ్రామస్తులు ఎప్పటికీ మర్చిపోమని అన్నారు. ఆమె చెప్పిన మాటలు ఆమె బదిలీపై వెళ్లినా కానీ మా మనసులో నుండి పోదని గ్రామస్తులు అన్నారు. మా గ్రామానికి ఒక్క ఆడబిడ్డగా మరి ఒక అక్క చెల్లె వదినగా మా గ్రామంలో స్ఫూర్తి నింపి వేరే ఆరోగ్య కేంద్రానికి వెళ్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ లలితను బదిలీ చేయడం బాధాకరమని గ్రామస్తులు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునంద. ఏఎన్ఎం సంగీత ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





## ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలను త్వరితగతిన బీ.ఎల్.ఓలకు అందించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఎస్ఐఆర్ అమలులో అలసత్వం ప్రదర్శించిన సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ
- బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ బీఎల్ఓ లకు సహకరించాలి

**నిజామాబాద్, జూలై 10 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారంలను తగిన వివరాలతో పూరించి త్వరితగతిన బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటర్లకు సూచించారు. వివరాలను డిజిటలైజేషన్ చేయాల్సి ఉన్నందున, నిర్ణీత గడువు వరకు వేచి చూడకుండా వెంటదివెంట ఫారాలను నింపి బీ.ఎల్.ఓలకు సమర్పించాలని ఓటర్లను కోరారు. శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటి కమిషనర్ పవన్ కుమార్ శర్మ న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డితో పాటు అన్ని జిల్లా కలెక్టర్లతో ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాల వారీగా ఎస్.ఐ.ఆర్ అమలులో ఇప్పటివరకు సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకుని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల నుండి ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వాటి వివరాలను డిజిటలైజ్ చేయడంలో వెనుకంజలో ఉన్న సూపర్వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో పురోగతి చూపని నిజామాబాద్ అర్బన్ పరిధిలోని ముగ్గురు సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్.ఐ.ఆర్ అమలు తీరును తేలికగా తీసుకోరాదని, నిర్ణీత గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని వారిపై ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువు సమీపించిన దృష్ట్యా శని, ఆదివారాలు సెలవు దినాలలో కూడా పని చేయాలని తేల్చి చెప్పారు. వచ్చే సోమవారం నాటికి అర్బన్ లో 35 శాతం, రూరల్ నియోజకవర్గాల పరిధిలో 50 శాతం ప్రక్రియ పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియలు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ జరపాలని, రోజువారీ ప్రగతిని తనకు నివేదించాలని ఆదేశించారు. బీ.ఎల్.ఓలకు సహకారం అందించేలా వీ.ఓ.ఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో కూడిన వారిని వాలంటీర్లుగా నియమించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఓటర్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఎన్యూమరేషన్ ఫారాలు సరైన విధంగా పూరించడంలో వారికి సహకరించాలని హితవు పలికారు.




ప్రతి బీ.ఎల్.ఓ వద్ద ఫొటోలతో కూడిన ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండాలన్నారు. వివరాల పరిశీలన సమయంలో అందుబాటులో లేని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్ల పేర్లను గుర్తిస్తూ పక్కాగా జాబితాను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ జాబితాపై రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బీ.ఎల్.ఏలు స్థానికంగా అందుబాటులో ఉంటూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు బీ.ఎల్.ఓలకు తగిన సహకారం అందించాలని అన్నారు. ప్రతి రోజు ఓటర్ల నుండి 50 చొప్పున ఎన్యూమరేషన్ ఫారంలు సేకరిస్తూ బీఎల్ఓ లకు అందించాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. కాగా, ఎన్యూమరేషన్ ఫారంలు అందించే విషయంలో ఓటర్లు తాత్సారం చేయకుండా, వెంటనే ఫారాలను వివరాలతో నింపి బీ.ఎల్.ఓలకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయలక్ష్మి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో గణనీయంగా తగ్గిన రోడ్డు ప్రమాదాల మరణాలు

- రాష్ట్రంలో ప్రమాదాల తగ్గింపులో నాలుగో స్థానంలో ఆదిలాబాద్ జిల్లా
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జులై : 10 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఆదిలాబాద్ జిల్లా పోలీసులు చేపట్టిన నిరంతర చర్యలు, విస్తృత అవగాహన కార్యక్రమాలు, కట్టుదిట్టమైన ట్రాఫిక్ అమలు చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. 2025 సంవత్సరపు తొలి ఆరు నెలలతో పోల్చితే 2026 తొలి ఆరు నెలల్లో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాలు, గాయపడిన వారి సంఖ్య గణనీయంగా తగ్గినట్లు ఆయన వెల్లడించారు. గత సంవత్సరంతో పోల్చితే రోడ్డు ప్రమాద మరణాలు సుమారు 25 శాతం మేర తగ్గడం జిల్లా పోలీసు శాఖ చేపట్టిన సమిష్టి కృషికి నిదర్శనమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రమాదాల తీవ్రతను తగ్గించి ప్రాణాలను కాపాడటమే పోలీసుల ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల తగ్గింపులో సైబరాబాద్, సంగారెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లాల తర్వాత ఆదిలాబాద్ జిల్లా నాలుగో స్థానంలో నిలవడం జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని తెలిపారు. ఈ విజయం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది, ఇతర శాఖలు, ప్రజల సహకారంతోనే సాధ్యమైందన్నారు. జిల్లాలో "అరైవ్ ఆలైవ్" కార్యక్రమాన్ని నిరంతరం అమలు చేస్తూ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించామని ఎస్పీ తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, జాతీయ రహదారుల వెంట ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు రోడ్ సేఫ్టీ క్లబ్‌లు, ఖాకీ కిడ్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించామన్నారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు, అధిక వేగంపై నిఘా, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, బ్లాక్ స్పాట్ల పరిశీలన, జాతీయ రహదారులపై నిరంతర హైవే పెట్రోలింగ్, ట్రాఫిక్ అవగాహన సదస్సులు, విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాల నియంత్రణకు కృషి చేశామని తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడి సామాజిక బాధ్యత కూడా అని ఎస్పీ అన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను స్వచ్ఛందంగా పాటించడం వల్లనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అంకితభావంతో పనిచేసిన ట్రాఫిక్ విభాగం, లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. "బాధ్యతాయుతంగా వాహనం నడపండి... ట్రాఫిక్ నియమాలు పాటించండి... సురక్షితంగా ఇంటికి చేరండి... ప్రతి ప్రాణం అమూల్యమే" అని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా ఇసుక నిల్వ చేస్తే కేసులు తప్పవు

**చిగురుమామిడి జులై 10 ( తెలంగాణ వాణి విలేఖరి )**

కరీంనగర్ జిల్లా చిరుమామిడి మండలంలో, రామంచ ,ఉల్లంపల్లి, అంటుకాలపల్లి గ్రామాలలో నాలుగు చోట్ల అక్రమంగా ఇసుక తరలించి నిల్వ ఉన్న ఇసుక డంపులను సుమారు 40 ట్రాక్టర్లు లోడుల ఇసుకను ,పోలీసు వారు పట్టుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు. వారి పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఉల్లంపల్లి లోఅక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను, పట్టుకొని



కేసు నమోదు చేశామని,అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టంరమైన చర్యలు తీసుకుంటామని చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.



## జనసేన పార్టీలో చేరిన మీసాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు మీసాల శ్రీనివాసరావు...

**జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్...**

**నిజామాబాద్ జూలై 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిజామాబాద్ జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమ నేత సామాజిక కార్యకర్త మీసాల ఫౌండేషన్ అధినేత మీసాల శ్రీనివాసరావు గురువారం రోజున హైదరాబాద్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నివాసంలో జనసేన పార్టీలో చేరారు. అనంతరం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా మీసాల శ్రీనివాసరావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మీసాల శ్రీనివాస్ తమకు 20 సంవత్సరాల అనుబంధం కలదని అదే విధంగా మీసాల ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో సంతోషకరమని అన్నారు. అనంతరం జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజలకు చేరువై జనసేన సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా మీసాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలు ప్రజా సేవకు పార్టీ కట్టుబాటు పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు తెలిపారు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు..

## విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తాం..

**సామాజిక తెలంగాణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్**




**నిజామాబాద్ జూలై 10: (తెలంగాణ వాణి ప్రతినిధి)**

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటాలు చేస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడుతామని సామాజిక తెలంగాణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ అన్నారు. ఎస్ టీ ఎఫ్ జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా క్రాంతి కిరణ్ రాథోడ్ నియమించిన సందర్భంలో శుక్రవారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం విద్యా రంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, సరైన వసతులు సౌకర్యాలు లేక విద్యార్థులు నాన్న కష్టాలు పడుతున్నారని అన్నారు. సరైన విద్యా బోధన అందక పోటీ పరీక్షలను తట్టుకోలేక వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక తెలంగాణ ఫ్రంట్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి వారితో కలిసి విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తామని, విద్యార్థులకు సరైన విద్యాబోధన తోపాటు అన్ని రకాల వసతులు అందేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన క్రాంతి కిరణ్ రాథోడ్ కు నియామక పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ ఎఫ్ సురేష్ నాయక్, వికాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



**నిర్మల్, జూలై 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. చేశారు. సీసీ కెమెరాల పనితీరు చూశారు. అగ్నిమాపక వ్యవస్థ పనితీరు తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అగ్నిమాపక అధికారి శివాజీ, తహసిల్దార్ రాజు, అధికారులు స్వాతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కార్

- ఖమ్మం రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్ రెడ్డి
- బిఆర్ఎస్‌కు రాజకీయ సమాధి తప్పదు
- 2029లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే







**చింతకాని (ఖమ్మం జిల్లా బ్యూరో) జూలై:10 (తెలంగాణ వాణి)**
ఖమ్మం జిల్లా చింతకానిలో నిర్వహించిన "రైతు ఆశీర్వాద సభ" లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, కేసీఆర్,హరీష్ రావుపై తీవ్ర విమర్శలు గుప్పించారు.పాలమూరు తనకు ప్రాణమైతే ఖమ్మం జిల్లా గుండెకాయలాంటి ప్రాంతమని పేర్కొంటూ,2023లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించినట్లే మళ్లీ ఆ పార్టీని రాజకీయంగా కోలుకోనివ్వరని అన్నారు.వచ్చే సాధారణ ఎన్నికలు 2028 డిసెంబరులో కాకుండా 2029 మే లేదా జూన్‌లో జరిగే అవకాశం ఉందని, అప్పటికి తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు, పార్లమెంట్ స్థానాలు 17 నుంచి 26కు పెరుగుతాయని పేర్కొన్నారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ 182 స్థానాల్లో 117 సీట్లు గెలిచి వరుసగా రెండోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్‌పై తీవ్ర విమర్శలు చేసిన సీఎం, మరోసారి నీళ్లు నింపితే భద్రాచలం వరకు ముంపు ముప్పు ఉంటుందని, గతంలో ఖమ్మం జిల్లాలో 44 గ్రామాలు నష్టపోయాయని ఆరోపించారు.ప్రజల ప్రాణాలతో రాజకీయాలు చేయవద్దని బీఆర్ఎస్‌ను హెచ్చరించారు. బీఆర్ఎస్ నిర్వహిస్తున్న సర్వేలను "దొంగ సర్వేలు"గా అభివర్ణించిన ఆయన, ఎన్నికల తేదీలు, నియోజకవర్గాల పునర్విభజన స్పష్టత లేకుండానే ఫలితాలు చెబుతున్నారని విమర్శించారు.హరీష్ రావు బీజేపీలో చేరబోనని కేసీఆర్‌పై ఒట్టు వేసి చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్న సీఎం, రైతు భరోసాను రూ.12 వేలకు పెంచామని, రైతు రుణమాఫీ అమలు చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు కొనసాగుతున్నాయని తెలిపారు.భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు మధిరలో ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేస్తామని ప్రకటించిన సీఎం, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోని 26 పార్లమెంట్ స్థానాల్లో కనీసం 20 స్థానాలను కాంగ్రెస్‌కు గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. సభ ముగింపులో "ఔర్ ఏక్ బార్... కాంగ్రెస్ సర్కార్" అంటూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు...

## గ్రామాల పారిశుద్ధ్య నిర్వహణలో సర్పంచ్ ల పాత్ర కీలకం.
### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు




**నిర్మల్, జూలై 10(తెలంగాణ వాణి ప్రతినిధి)**
శుక్రవారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సర్పంచ్ లకు గ్రామ పరిపాలన అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అత్యంత కీలకమని వివరించారు. ఇందుకోసం సర్పంచ్ లు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ అంశంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని వివరించారు. తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలన్నారు. చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీ, ఆదాయ సృష్టి చేసుకోవచ్చని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, పంచాయతీరాజ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రతి రోజు బడికి పంపి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, జులై : 10 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
పిల్లలను ప్రతి రోజు బడికి పంపి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. శుక్రవారం తలమడుగు మండలం డోర్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్య, మౌలిక వసతులు ఎంతో కీలకమని, నూతన విబిజి రామ్ జీ స్కీమ్ ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే పాఠశాలలో వసతులు మెరుగయ్యాయని, కాబట్టి తల్లిదండ్రులంతా బాధ్యతగా పిల్లలను ప్రతిరోజూ బడికి పంపించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా త్వరలోనే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తూ.. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతిరోజూ హోంవర్క్ ఇచ్చి పర్యవేక్షించాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. గతంలో వరద ముంపు ప్రాంతాల పరిశీలనకు వచ్చినప్పుడు గ్రామస్థులు బడి సమస్యలను తన దృష్టికి తెచ్చారని, దానికి స్పందించి త్వరగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులను, సర్పంచ్, కాంట్రాక్టర్ లను కలెక్టర్ అభినందించారు.అనంతరం పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి ఆయన మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, ఏంఆర్ఓ రాజ్ మోహన్, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ పూజ, మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవీందర్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ ప్రమాద బాధితుడికి సకాలంలో ప్రాణరక్షణ



**కన్నాయిగూడెం,జులై10(తెలంగాణ వాణి)**
:ములుగు జిల్లా కన్నాయిగూడెం స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఎం.లాల్ మహమ్మద్ విధి నిర్వహణలో భాగంగా ములుగు కేంద్రంలో డ్యూటీ ముగించుకుని కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్‌కు తిరుగు ప్రయాణిస్తున్న క్రమంలో తన మానవత్వాన్ని చాటుకున్నారు చింతగూడెం
గ్రామ సమీపంలో ఓ వ్యక్తి స్వీయ ప్రమాదానికి (సెల్ఫ్ యాక్సిడెంట్) గురై రోడ్డుపై అపస్మారక స్థితిలో పడిఉండటాన్ని గమనించిన వెంటనే స్పందించి ఆలస్యం చేయకుండా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు, వాహనం సంఘటనా స్థలానికి చేరుకున్న అనంతరం బాధితుడిని అంబులెన్స్‌లో ఎక్కించి ఎటూర్ నాగారం సీహెచ్‌సీకు తరలించేలా చర్యలు చేపట్టారు.ప్రమాద బాధితుడి ప్రాణాలను కాపాడేందుకు సకాలంలో స్పందించిన పోలీస్ కానిస్టేబుల్ ఎస్‌కే లాల్ మహమ్మద్ మానవత్వానికి నిదర్శనంగా నిలిచారని స్థానికులు కొనియాడారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఆయన సేవాభావాన్ని అభినందిస్తూ, విధి నిర్వహణతో పాటు సామాజిక బాధ్యతను చాటుకున్నారని ప్రశంసించారు.

## అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంల పంపిణీ చేసిన కౌన్సిలర్ మిండా హరిబాబు



**అశ్వరావుపేట ఆర్ సి జూలై 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంఅశ్వరావుపేట మున్సిపాలిటీ ప రిధిలోని 10వ వార్డులో అంగ న్వాడీ చిన్నారులకు యూనిఫాం ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు ముఖ్య అతిథిగా పా ల్గొని చిన్నారులకు యూనిఫాంల ను పంపిణీ చేశారు.ఈ సందర్భం గా కౌన్సిలర్ మిండా హరిబాబు మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తె లిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హు లైన చిన్నారికి చేరేలా కృషి చే యాలని, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్య విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపా లని సూచించారు. యూనిఫాం ద్వారా పిల్లల్లో క్రమశిక్షణ, సమా నత్వ భావన, విద్యపై ఆసక్తి పెరు గుతుందని పేర్కొన్నారు.వార్డులో చిన్నారుల సంక్షేమం, విద్యాభివృ ద్ధికి అవసరమైన కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉం టుందని హరిబాబు హామీ ఇచ్చా రు. చిన్నారులు ఉన్నత లక్ష్యాల ను సాధించి సమాజానికి ఆదర్శం గా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, దయాకర్, కరుణా రాంబాబు శేఖర్, మస్తాన్, బాలాజీ, అంగ న్వాడీ సిబ్బంది పిల్లల తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఏరియా ఆసుపత్రి నిర్మాణం వేగవంతం చేయాలి

- ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలి
- ఏజెన్సీ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి
- వైద్యులను, సిబ్బందిని నియమించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్



**అశ్వారావుపేట ఆర్ సి జూలై 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలనే సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శు క్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటే శ్వర్లు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించింది. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొక్కెర పాటి పుల్లయ్య తో కలిసి మం డల కమిటీ ఆధ్వర్యంలో ఆసుప త్రిని పరిశీలించారు.ఈ సంద ర్భం గా ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరిం టెండెంట్ డాక్టర్ మౌనిక తో సమా వేశమైన నాయకులు ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అత్యవసర విభాగం, తల్లి - శిశు విభాగం, డయాలసిస్ కేంద్రం, పురుషులు, మహిళల వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులు, క్షతగా త్రులతో మాట్లాడి వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లా డుతూ అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రస్తు తం ఉన్న ఆసుపత్రిలో అవసర మైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ గ్రామాల్లో క్రమం తప్పకుండా ప్రత్యేక వైద్య శిబిరా లు నిర్వహించాలని, ఖాళీగా ఉన్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సౌకర్యాల కొరత, వైద్యులు, సిబ్బంది లోటుపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు.జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వ ర్యంలో నే వైద్య సేవలు అందిం చాలని, ప్రభుత్వ వైద్యుల ను నియమించాలని,డైలాసిస్ కేంద్రం లో కాంట్రాక్టు విధానం రద్దు చేసి ప్రభుత్వమే నిర్వహించాలని డి మాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యుడు బీ. చిరంజీవి, మండల కార్యదర్శి సోడెం ప్రసాద్, అశ్వారావుపేట మున్సిపాలిటీ క్రిస్టియన్ మైనా రిటీ కో-ఆప్షన్ కౌన్సిలర్ తగరం నిర్మల, మండల కమిటీ కార్యద ర్శివర్గ సభ్యులు గంగరాజు, మడి పల్లి వెంకటేశ్వరరావు, కుంజ ము రళి తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లిలో విద్యా సంస్థల బంద్ సక్సెస్

- రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.
- విద్యా శాఖకు మంత్రిని వెంటనే నియమించాలి.
- 27 వేలపాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనను మానుకోవాలి.
- ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ డిమాండ్.



**అశ్వరావుపేట ఆర్సి జూలై 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అశ్వరావుపేట(ములకలపల్లి)పెండింగ్ లోఉన్న స్కాలర్షిప్స్ రీయిం బర్స్మెంట్ తక్షణమే రాష్ట్ర ప్రభు త్వంవిడుదలచేయాలని ఎస్ఎఫ్ ఐ మండల నాయకులు ముదిగొం డప్రశాంత్,ఏఐఎస్ఎఫ్ నాయ కు లు తెల్లం అఖిల్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారురాష్ట్ర వ్యాప్తం గా విద్యా సంస్థలబంద్ లోబాగం గా శుక్రవారం మండల కేంద్ర ము లోనిఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలోమండల వ్యాప్తంగా విద్యా సంస్థలబంద్ సంపూర్ణంగా జరిగిం ది ఈ సందర్భంగా ముదిగొండ ప్ర శాంత్ మాట్లాడారురాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి రెండున్న రేళ్ల నడుస్తున్నప్పటికీ రాష్ట్రం లో అత్యంత కీలక శాఖ విద్యా శాఖ కు మంత్రి ని నియమించక పోవ డంవల్లవిద్యావ్యవస్థ ధననీ యం గా మారిందని ఆరోపించారు. వి ద్యా శాఖకు మంత్రిని వెంటనే ని యమించాలని డిమాండ్చేశారు. 27 వేల పాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనను తక్షణ మే మానుకోవాలని అన్నారు మ ధ్యాహ్న భోజన పథకాన్ని మహి ళా సంఘాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖాళీ గా ఉన్న టీచర్, లెక్చరర్ పోస్టులను వెంట నే భర్తీ చేయాలని డిమాండ్ చేశా రు.విద్యార్థులకు ఉచితంగా రవా ణా సౌకర్యం, ఉచితంగా బస్సు పాసులు అందజేయాలని డిమాం డ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ వి ద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరిక ట్టాలనీ కోరారు ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాల ని విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరో ధక,డ్రగ్స్ నిరోధకకమిటీలు ఏర్పా టు చేయాలన్నారు.విద్యా హక్కు చట్టం అమలు చేసి,పేద విద్యార్థు లకు 25 శాతం విద్యార్థులకు ఉ చిత ప్రవేశాలు కల్పించాలని డి మాండ్ చేశారు.ప్రైవేటు కార్పొరే ట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు, యూనిఫాం నోట్ బుక్స్ విక్రయ కేంద్రాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారురాష్ట్రంలో విద్యార్థి సంఘా ల ఎన్నికలు వెంటనే నిర్వహించా లని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో శరత్ కళ్యాణ్ సంజయ్ శేఖర్,నాగ చైతన్య,నిశాంత్,దీపు వంశీ,సాంబ, ఏఐఎస్ఎఫ్ నాయ కులు దోణి,నిఖిల్,గోపిక,స్వాతి, లావణ్య,రమ్య, తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

### ఎమ్మెల్సీ ఎల్ రమణ



**చిగురుమామిడి జులై 10 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కును కల్పించే బా ధ్యతను బిఆర్ఎస్ బిఎల్ ఎ లు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. మండల కేంద్రంలో బిఎల్ఎ3 లతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సర్ ప్రక్రియను బిఆర్ఎస్ నాయకులు ఓటర్ జాబితా ఫారాలను పూర్తి వివరాలతో పొందుపరిచి ఓటర్లకు సహకరించాలన్నారు. అనేక సమస్యలు ఓటర్లలో ఉన్నాయని వాటిని నివృత్తి చేయాలన్నారు. జులై 24 వరకు గడువు ఉన్నందున సాధ్యమైనంత తొందరగా జాబితా ఫారాలను బి ఎల్ ఓ లకు అందజేయాలన్నారు. ఏమైనా ఓటర్లలో సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, కరీంనగర్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ దొంగ ఓట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత బిఆర్ఎస్ నాయకుల పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్, కత్తుల రమేష్, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, ఎస్ కె సిరాజ్, వేణు, మల్లేశం, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, మండల నాయకులు సర్పంచులు కిషన్ రెడ్డి, రమేష్, కృష్ణమాచారి, సర్వర్ పాషా, రాంబాబు, శ్రీనివాస్, మల్లేశం, శరబంధ రెడ్డి, సత్యనారాయణ మీద గ్రామాల బి ఎల్ ఏ లు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు , మహిళలు, తదితరులు,పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను గడువులోగా పూర్తి చేయాలి
- భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ



**ములుగు,జులై10(తెలంగాణ వాణి):**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని,ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ ఎన్నికల అధికారులను ఆదేశించారు.శుక్రవారం న్యూఢిల్లీ నుంచి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 కార్యక్రమంపై భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఈ నెల 24వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.06 శాతం పూర్తయిందని, డిజిటలైజేషన్ ప్రక్రియ 33.31 శాతం పూర్తయిందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.

## రక్తదానం ప్రాణదానం తో సమానం

### సాయి సంజీవని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జగన్మోహన్, డా,సుష్మ



**సంగారెడ్డి, నారాయణఖేడ్, జూలై 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నారాయణఖేడ్ పట్టణంలోని సాయి సంజీవని హాస్పిటల్ 15వ వార్షికోత్సవం పురస్కరించుకొని అలాగే హాస్పిటల్ వైద్యులు ,డా జగన్మోహన్ జన్మదినం సందర్భంగా సాయి సంజీవని హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జగన్మోహన్, డాక్టర్ సుష్మ ప్రారంభించి రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవాలు, థలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం ఎంతో అవసరమని తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ మెగా రక్తదాన శిబిరంలో యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలకు హాస్పిటల్ యాజమాన్యం ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్ హాస్పిటల్ సిబ్బంది, వైద్య బృందం, స్వచ్ఛంద కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## 16వ ఆర్థిక సంగం మార్గదర్శకాల అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అదనపు కలెక్టర్




**మెదక్ జిల్లా 10: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి సర్పంచ్ లు స్థానిక అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. గురువారం రోజు న జిల్లాలోని నర్సాపూర్ మరియు తూప్రాన్ డివిజన్‌లలోని 248 గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులందరితో నర్సాపూర్‌లోని దీఎ=×లో గ్రామ పంచాయతీ అభివృద్ధి సమగ్ర ప్రణాళికిక, ఎదీ+=ూవీజీ×, జల సిరి, ూా=, ూజెవీ నియమాలు, 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలు మరియు ఇతర ముఖ్యమైన అంశాలపై ఒక రోజు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అవగాహన కార్యక్రమానికి జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య డిఎల్పిఓ తూప్రాన్ డి ఎల్ పి ఓ నర్సాపూర్ తూప్రాన్ నరసాపూర్ మండలాల ఎంపీడీవోలు ఎంపీలు అందరు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ హాజరవడం జరిగింది.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో సర్పంచ్ లు, వార్డు సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అందుబాటులో ఉన్న వనరులతో పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు లభించే 15వ, 16వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులు, పన్నుల ద్వారా వచ్చే ఆదాయం, వి బి జి రామ్ జీ పథకం తదితర వనరులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జంతు పునరుత్పత్తి నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పశువైద్య శాఖ ద్వారా శస్త్రచికిత్సలు, యాంటీ రేబిస్ టీకాలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని, గ్రామ పంచాయతీలు కుక్కలను పట్టుకోవడం, సంరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని తెలిపారు. మురుగునీటి వ్యవస్థలు, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ హాళ్లు, త్రాగునీటి సరఫరా, సౌర విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి పనులకు ప్రభుత్వ పథకాలలో ప్రత్యేక నిధులు అందుబాటులో ఉన్నాయని, ఆయా పథకాల మార్గదర్శకాల ప్రకారం ప్రతిపాదనలు రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఉపాధి హామీ, విబి జి రామ్ జీ పథకాల క్రింద చేపట్టిన పనులకు చెల్లింపులు నిర్ణీత గడువులో జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు, సకాలంలో సమర్పించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులను ప్రజా ప్రయోజనాల కోసమే వినియోగించాలని, నిధుల దుర్వినియోగం, మళ్లింపు జరిగినట్లయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘాల భవనాలు, ఇతర ప్రాధాన్యత కలిగిన మౌలిక వసతుల నిర్మాణానికి అవసరమైన భూమి, పరిపాలనా అనుమతులు జిల్లా యంత్రాంగం నుంచి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు కూరగాయల సాగు కోసం పందిళ్ల ఏర్పాటు, బీటీ రహదారులు, మ్యాజిక్ డ్రైన్లు, సౌర విద్యుత్ ఆధారిత వీధి దీపాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాలలో చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని, అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ లు చొరవ తీసుకుని గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### సాయి సంజీవని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జగన్మోహన్, డా,సుష్మ



**సంగారెడ్డి, నారాయణఖేడ్, జూలై 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నారాయణఖేడ్ పట్టణంలోని సాయి సంజీవని హాస్పిటల్ 15వ వార్షికోత్సవం పురస్కరించుకొని అలాగే హాస్పిటల్ వైద్యులు ,డా జగన్మోహన్ జన్మదినం సందర్భంగా సాయి సంజీవని హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జగన్మోహన్, డాక్టర్ సుష్మ ప్రారంభించి రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవాలు, థలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం ఎంతో అవసరమని తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలకు హాస్పిటల్ యాజమాన్యం ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్ హాస్పిటల్ సిబ్బంది, వైద్య బృందం, స్వచ్ఛంద కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: ఏఐటీయూసీ




**జమ్మికుంట, జులై 10, ( తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
రాష్ట్రంలోని హమాలి కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పని భద్రత, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంట మండలం కోరపల్లిలో నిర్వహించిన కరీంనగర్ జిల్లా కో-ఆపరేటివ్ హమాలి కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 12న కరీంనగర్‌లో జరిగే జిల్లా మహాసభకు, సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలకు హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా కోరపల్లి యువ చైతన్య తాపీ సంఘానికి చెందిన సుమారు 20 మంది కార్యకర్తలు బుచ్చన్న యాదవ్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీలో చేరారు. సమావేశంలో హమాలి కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు

# తోటపల్లి లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌కు భూమి పూజా చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట స్వామి

**హుస్నాబాద్ రూరల్ జూలై 19(తెలంగాణ వాణి )**
హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో 45.15 కోట్ల రూపాయలతో అధునాతన సాంకేతిక కేంద్రం నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్ వివేక్ వెంకట స్వామి లు అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం, టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టి టి ఎల్ ) భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 65 ప్రభుత్వ ఐటీఐలను (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్స్ ) అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేసే అవకాశం వుంది దీని ద్వారాయువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించడం, ఉపాధి అవకాశాలను పెంచడం , పరిశ్రమలు, ఎం ఎస్ ఎం ఇ లకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడం ,ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను ఆధునీకరిస్తుంది ..శిక్షణ పొందే రంగాల్లో ప్రొడక్ట్ డిజైన్ , మాన్యుఫాక్చరింగ్3ఐ ప్రింటింగ్ ,రోబోటిక్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, మాన్యుఫాక్చరింగ్ ఎగ్జిక్యూషన్ సిస్టమ్స్ ,ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవి ) ,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎల్ వొ టి )పై శిక్షణ అందించడం జరుగుతుండడం వలన ఒక్క ఏటీసీ ఖర్చు: ?45.15 కోట్లు అయితే అందులో టాటా టెక్నాలజీస్ వాటా: ?31.05 కోట్లు ఉండగా ఇతర యంత్రాలు , సాఫ్ట్‌వేర్ ,పరికరాలు, శిక్షణ సామగ్రి అందించడం జరుగుతుంది.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ వాటా: ?14.01 కోట్లు భవన నిర్మాణం,విద్యుత్ పనులు, ఫర్నిచర్ ,పుస్తకాలు, ఇతర సదుపాయాలు కల్పిస్తారు.రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీ ల మొత్తం వ్యయం: ?2,379.63 కోట్లు ఖర్చు చేస్తుందిఇప్పటి వరకు 4,750 మంది అభ్యర్థులు టమాకామ్ ద్వారా విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం నమోదు అయ్యారు.గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో 54 ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.దీంతో రాష్ట్రంలో 65 ం 54 = 119 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పడనున్నాయి.వ్యవసాయం, పశు సంవర్ధక, మత్స్యశాఖ, ఐసీఆర్ఐశాట్ (ఐ సి ఆర్ ఐ ఎస్ ఏ టీ ), కేవీకేలు (కేవీకె ఎస్ ), అటారి (ఆటరీ ) తదితర సంస్థలతో సమావేశాలు నిర్వహించి అవసరమైన కోర్సులను గుర్తించారు.ఒక్క ఏటీసీ లో మొత్తం ప్రవేశ సామర్థ్యం 288 మంది.శిక్షణార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు ,నెలవారీ స్టైపెండ్ప్రతి శిక్షణార్థికి నెలకు ?2,000 స్టైపెండ్ అందజేస్తారు.రాష్ట్రవ్యాప్తంగా 34,344 మంది శిక్షణార్థులకు ఈ ప్రయోజనం ఉంటుంది.18,890 మంది పురుష శిక్షణార్థులకు రెండు జతల యూనిఫాంలు.



6,101 మంది మహిళా శిక్షణార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేస్తారు.ఈ ప్రాజెక్టు ద్వారా హుస్నాబాద్ ఐటీఐ ఆధునిక సాంకేతిక శిక్షణా కేంద్రంగా మారి, స్థానిక యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఏ ఎం సీ చైర్మన్ బోలిశెట్టి శివయ్య, మండల పార్టీ అధ్యక్షులు వెన్నరాజు, పట్టణ అధ్యక్షులు వి వి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ,పిడిఎస్యు**
**జహీరాబాద్/టౌన్: జూలై 10(తెలంగాణ వాణి ప్రతినిధి)**
వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ,పీడిఎస్యు రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా జహీరాబాద్ డివిజన్ లో నేడు నిర్వహించిన కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సందీప్,పీడిఎస్యు డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ లు మాట్లాడుతూ.వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంధు సంపూర్ణం విజయవంతం నిర్వహించడం జరిగింది రాష్ట్రంలో 27వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనను మానుకోవాలి.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతలయూనిఫామ్,పాఠ్యపుస్తకాలు అందించాలి.మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి,అక్షయపాత్ర,ఇస్కాన్,మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకుఅప్పగించాలి.ఖాళీగా ఉన్న టీచర్,ఎంఈఓ,డీఈవో మరియు లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి.ప్రైవేట్,కార్పోరేట్ విద్యావ్యాపారాన్ని అరికట్టి,ఫీజు నియంత్రణ చట్టం చేయాలి.విద్యాహక్కు చట్టం అమలు చేసి,పేద విద్యార్థులకు 25% ఉచిత ప్రవేశాలు కల్పించాలి.ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు,యూనిఫామ్,




నోట్బుక్ విక్రయ కేంద్రాలను మూసివేయాలి.పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి జి.ఓ నెం:7,8,9 లను రద్దు చేయాలి.ఇంటర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి, నిధులు కేటాయించాలి.అద్దె భవనాలలో నడుస్తున్న పాఠశాలలు, హాస్టల్స్,గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి.అన్నారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నిద్రమత్తు వదిలి విద్య రంగ సమస్యల పరిష్కరించాలని అన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధమవుతమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు రిషి,నాయకులు కోటేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్,భరత్ పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శిఈ గోపాల్, నాయకులు రాకేష్, నరేందర్, రవి,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదు

**డిండి మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**
**డిండి జులై 10( తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, విద్య రంగాభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం డిండి మండలంలో కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పూర్తిగా విజయవంతం అయింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించగా,ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టాన్ని రూపొందించాలని, తక్షణమే పెండింగ్ లో ఉన్న 9వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి



విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్పత్ సౌకర్యం కల్పించాలని, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించి, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ బిసి ఎస్ఎంఎస్ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో అన్ని విద్యార్థి సంఘాలు సంఘటితమై పెద్ద ఎత్తున ఉద్యమించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు కళ్లెం సిద్దు, తరుణ్, విజయ్, కుమార్, భాస్కర్, శ్యామ్సన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దాకూరి ఎల్లయ్య, పదవి విరమణ సన్మాన సభ,

**పిఆర్టియు టీఎస్ కంగ్టి మండల శాఖ,**
**సంగారెడ్డి,కంగ్టి,జులై 10,( తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని ముర్కుంజల్ గ్రామ పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన దాకూరి ఎల్లయ్య, సన్మాన సభ శుక్రవారం ఘనంగా నిర్వహించరు. పిఆర్టియు టీఎస్ కంగ్టి, మండల కమిటీ పూలమాల శాలువా సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘ ఉపాధ్యాయ సేవల అనంతరం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మీరు విద్యార్థుల జీవితాల్లో వెలిగించిన జ్ఞాన జ్యోతి ఎప్పటికీ చిరస్మరణీయం అని అన్నారు. మీ రెండవ ఇన్నింగ్స్ ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. 30 సంవత్సరాల అంకితభావంతో విద్యారంగానికి సేవ చేసినమీ సేవలు, మరువలేనివి అని అన్నారు. విద్యను దీపంగా వెలిగించి, ఎందరో విద్యార్థుల



భవిష్యత్తుకు బాటలు వేసిన గురువుగా, మీరు ఇచ్చిన విద్యవిద్యార్థుల జీవితాలకు వెలుగు,30 ఏళ్ల సేవకు శతకోటి వందనాలను తెలిపారు. బడిలో మీ అడుగులు వెయ్యి భవిష్యత్తులకు బాటలు,ఈరోజు విరమణ అయినామీ సేవ చరిత్రగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర నాయకులు ఖీఫాయత్ అలీ,మండల అధ్యక్షులు సంగ్ శెట్టి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బందు మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## జిఎన్ఎన్ఎస్ కృషి విజ్ఞాన కేంద్ర ఆధ్వర్యంలో నవధాన్యాల ఫీల్డ్ వద్ద క్షేత్ర ప్రదర్శన.

**జమ్మికుంట. జులై 10, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ లో భాగంగా ఈరోజు సైదాబాద్ గ్రామంలో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతాప్ స్వరూప నవధాన్యాల ఫీల్డ్ వద్ద క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమార్ నవధాన్యాలు చల్లుకోవడం వల్ల కలిగే ఉపయోగాల గురించి రైతులకు వివరించడం జరిగింది . అలాగే 9 నుంచి 30 రకాల నవధాన్యాలు చల్లుకున్నట్లయితే వాటి వేళ్ళ నుండి వేరు బుడిపెలు వేర్లపై ఏర్పడే ప్రయోజనకరమైన సూక్ష్మ జీవులు నత్రజనిని స్థిరీకరించే రైజోబియం వంటి బాక్టీరియాకు ఆశ్రయం ఇస్తాయని క్లుప్తంగా రైతులకు వివరించడం జరిగింది. అలాగే చల్లిన నవధాన్యాలను 35 నుండి 40 రోజుల మధ్యలో పొలంలో కలియదున్నలని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మరియు ఫీల్డ్ కో-ఆర్డినేటర్స్ దాట్ల రమాదేవి, రాము , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ కార్యక్రమంలో పాల్గొన్న రాజపేట విద్యార్థులు



**రాజాపేట, జులై 10(తెలంగాణ వాణి విలేకరి)**
రాజాపేట మండల కేంద్రంలోని పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులు శుక్రవారం కడ్తాల్ లో జరుగుతున్న యంగ్ ఏర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో పాల్గొన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారి అనుమతితో సెంటర్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు తడక రాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## రాజపేట పట్టణ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ కు సన్మానం



**రాజపేట జూలై: 10(తెలంగాణ వాణి విలేకరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన రేణిగుంట పి ఎస్ సి ఎస్ నూతన చైర్మన్ రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో నంగునూరు ప్రభాకర్ బెజుగం నాగభూషణం పులిగిల్ల నర్సింలు నంగునూరు కృష్ణ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## శారీరక దృఢత్వానికి క్రీడలే మార్గం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- జగిత్యాల జిల్లా పోలీసు వార్షిక క్రీడలు ఘనంగా ప్రారంభం



**జగిత్యాల:జూలై 10 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ వార్షిక జిల్లా పోలీసు క్రీడలు శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.రెండు రోజుల పాటు కొనసాగే ఈ క్రీడోత్సవాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు విధుల్లో ఉండే ఒత్తిడిని తగ్గించి స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎస్పీ తెలిపారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి ఉల్లాసాన్ని కలిగించేందుకు ప్రతి సంవత్సరం ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో పరేడ్ నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్పోర్ట్స్ జెండాను ఎగురవేసి, బెలూన్లను గాలిలోకి వదిలి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు నిష్పక్షపాతంగా, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఉద్యోగుల మధ్య సఖ్యత, జట్టు భావన పెంపొందించడంలో ఇలాంటి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.అనంతరం ఎస్పీ స్వయంగా రన్నింగ్, వాలీబాల్, క్రికెట్‌లో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ రెండు రోజుల క్రీడల్లో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, క్యారమ్, చెస్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, రాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, సైదులు, వేణు, ఎస్ఐలు, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజపేట మండల పిఎసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య



**రాజపేట జూలై: 10(తెలంగాణ వాణి విలేకరి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం రాజపేట మండల పిఎసిఎస్,నూతన చైర్మన్‌గా నియమితులైన నమిల మహేందర్ గౌడ్ మరియు వారి పాలకమండలి సభ్యులతో కూడా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతులకు అండగా నిలిచి వ్యవసాయాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాలు మరియు ఇతర సేవలను పారదర్శకంగా అందించడంలో పిఎసిఎస్ పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులు రైతుల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవాభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సహకార శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిఎసిఎస్ సభ్యులు, రైతులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## పురుగు పట్టి, ముక్కిపోతున్న రేషన్ బియ్యం

### 18 నెలలు కావస్తున్న పట్టించుకోని సివిల్ సప్లై అధికారులు



**రాజపేట జులై: 10(తెలంగాణ వాణి విలేఖరి)**

రాజాపేట లో 500 క్వింటాలకు పైగా మురుగుతున్న బియ్యం రాజపేట మండలంలో 500 క్వింటాళ్ల కు పైగా దొడ్డు బియ్యం రేషన్ షాపుల్లో పురుగులు పట్టి ముక్కిపోతున్నాయి. ఈ విషయంపై 18 నెలలకు పైగా సంబంధిత రేషన్ డీలర్లు అధికారులకు విన్నవించుకుంటున్నప్పటికీ సమాధానం రాకపోవడంతో డీలర్లు అనేక తిప్పలు పడుతున్నారు. మండలంలో 23 రేషన్ షాపులు ఉండగా 15 పెద్ద రేషన్ దుకాణాలు 8 చిన్న రేషన్ దుకాణాలు ఉన్నాయి. పెద్ద దుకాణాల్లో 30 క్వింటాళ్ల బియ్యం చిన్న, రేషన్ షాపుల్లో 20 క్వింటాళ్ల బియ్యం మూలుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ చేపట్టిన నాటినుండి అప్పటివరకు దుకాణాల్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని ఏం చేయాలో ఆదేశాలు జారీ చేయకపోవడంతో 18 నెలకు పైగా అట్టి బియ్యం రేషన్ దుకాణాల్లో నిలువ ఉండడంతో పురుగులు పట్టి తుట్టెలు, ముక్కిపోవడం దుర్వాసన లాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో డీలర్లు అనేక అవస్థలు పడుతున్నారు. పరిస్థితులను బట్టి చూస్తే ఈ మధ్యకాలంలో కూడా అట్టి పురుగులు పట్టిన దొడ్డు బియ్యాన్ని ఏం చేయాలనే విషయాన్ని అధికారులు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. రేషన్ దుకాణాల పరిసర నివాసితులు పురుగులు పట్టిన బియ్యంతో ఇబ్బందులు పడుతూ ఆగ్రహం చెందుతున్నట్లు తెలుస్తోంది. దొడ్డు బియ్యం బస్తాలను చూసిన ప్రతి ఒక్కరు అధికారుల నిర్లక్ష్యం పై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా రేషన్ షాపులో మూలుగుతున్న దొడ్డు బియ్యశీ పై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పలువురు రేషన్ డీలర్లు కోరుతున్నారు. స్థలం కొరత కూడా కలుగుతోందని రేషన్ డీలర్లు వాపోతున్నారు. ప్రస్తుతం సన్న బియ్యం బస్తాల కు కూడా దొడ్డు బియ్యం పురుగులు పడుతున్నాయని రేషన్ డీలర్లు చెబుతున్నారు.

# మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ధర్మపురిలో 'నషా ముక్త్ భారత్ -- మిషన్ పరివర్తన్'లో పాల్గొన్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ

**జగిత్యాల:జులై 10(తెలంగాణ వాణి ప్రతినిధి)**

– యువత దేశ భవిష్యత్తు అని, వారు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ జీవిత లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ పరివర్తన్ డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. డ్రగ్స్ దందాను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసిందని చెప్పారు. "ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది" అనే నిర్లక్ష్య ధోరణి జీవితాన్ని నాశనం చేస్తుందని



హెచ్చరించారు.డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్లలో వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సంకోచం లేకుండా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి యువతను సరైన దారిలో నడిపించాలని సూచించారు. ప్రతి విద్యాసంస్థలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల వ్యక్తి మాత్రమే కాదు కుటుంబం, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పోస్టర్లు, సందేశాలను ప్రదర్శించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**వీణవంక, జులై 10 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) :**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో పలు పరామర్శలు, ( సీఎంఆర్ఎఫ్ )చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారికి స్థానికులు చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదని, సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదు చేశారు.దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రిలో మొత్తం 12 మంది సిబ్బంది మంజూరై ఉండగా, వారిలో 6 మంది డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం ఒక్క వైద్యుడితోనే ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతోందని గుర్తించారు. దీంతో ప్రజలకు అవసరమైన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా వైద్యాధికారి ( డి ఎం ఉ హెచ్ ఓ )తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే డిప్యూటేషన్‌పై వెళ్లిన సిబ్బందిని వెంటనే తిరిగి విధుల్లోకి రప్పిచి, ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య



సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించి, ప్రసవాల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచి మూడు సార్లు అవార్డులు సాధించిందని గుర్తు చేశారు. అలాంటి ఆసుపత్రి నేడు నిర్లక్ష్యానికి గురికావడం బాధాకరమని, ప్రస్తుతం అందుతున్న సేవలపై గ్రామస్తుల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.వారం రోజుల్లో మరోసారి ఆకస్మికంగా ఆసుపత్రిని సందర్శిస్తానని, అప్పటిలోపు ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు, పరిశుభ్రత, రోగులకు అందించే వైద్య సేవల్లో స్పష్టమైన మెరుగుదల కనిపించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువగా పేద, నిరుపేద కుటుంబాల ప్రజలే వస్తారని, వారికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్య సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బాల కిషన్ రావు, వీణవంక మండల మాజీ ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, చల్లూరు సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన

**రాజాపేట, జులై 10 (తెలంగాణ వాణి విలేకరి)**

ఏకాదశి పర్వదినం శుక్రవారం ఉదయం రాజాపేట లో ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో నగర సంకీర్తన నిర్వహించారు. మర్కుకుక్ శ్రీ బావానంద స్వామి వారి ఆశీస్సులతో అద రాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి హరే రామ నామ జపంతో ప్రధాన వీధుల గుండా పలు ఆలయాలను దర్శించుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దేవత మూర్థులకు ప్రత్యేక పూజలు మంగళహారతి ప్రసాద వితరణ చేశారు . సామూహిక భవానంద అష్టకం చేపట్టారు. నంగునూరు జగదాంబ,



నంగునూరు రాజు, బిర్రు శ్రీనివాసులు, బిర్రు లక్ష్మి, బోగ లత, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రాంసాగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**కొమురవెల్లిజూలై.10( తెలంగాణ వాణి ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం, రాంసాగర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ఐదు లక్షలతో ఎస్సీ కాలనీలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు భూమిపూజ నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏసిరెడ్డి మల్లారెడ్డి, వార్డు సభ్యులు చింతల కరుణాకర్, గంగుల ఐలయ్య, తాడూరి రమేష్, తాడూరి కవిత పాల్గొన్నారు. అలాగే గ్రామ నాయకులు అక్కేనపల్లి ప్రవీణ్ రెడ్డి, గుండా చంద్రం, అక్కేనపల్లి యాదవ రెడ్డి,అక్కేనపల్లి నర్సింహారెడ్డి, చింతల రమేష్, శెట్టిపల్లి విజేందర్ రెడ్డి, అక్కేనపల్లి సత్తిరెడ్డి, తాడూరి రవి, తాడూరి పరమేష్, తాడూరి నీలవ్వ, తాడూరి నరేష్, గిద్దల యాదగిరి, గుజ్జ రాజయ్య , తాడూరి యాదగిరి, తాడూరి మహేందర్, వెంకటేష్, గ్రామ పెద్దలు ఉ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

## భూముల సర్వే ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

- సాదా బైనామా భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.
- అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలి.

**కరీంనగర్:జూలై 10 (తెలంగాణ వాణి ప్రతినిది)**

జిల్లాలో చేపడుతున్న భూముల సర్వే,రీ-సర్వే ప్రక్రియను మరింత వేగవం తంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారు లను ఆదేశించారు.సాదా బైనామా--భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పు డు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించా రు.ప్రతి అంశంలో అధికారు లు పక్కా ప్రణాళికతో ముం దుకు సాగుతూ ప్రజలకు వేగంగా సేవలు అందించాల న్నారు.శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్డీవోలు,కలెక్టరేట్ సూపరిం టెండెంట్లు,సంబంధిత శాఖల అధికారులతో భూముల సర్వే,రీ-సర్వే,భూభారతి-- సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం,ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో చేపట్టిన భూముల సర్వే నంబర్లపై రీ-సర్వే పనులను వేగవంతం చేయాలని సూచిం చారు.జిల్లాలో మొత్తం 70 గ్రామాల్లో భూముల సర్వే నంబర్లపై సర్వే చేపడుతున్నా మని,ఇప్పటికే ఏడు గ్రామా ల్లో పనులు ప్రారంభమైనట్లు తెలిపారు.మిగిలిన గ్రామాల్లో కూడా యుద్ధ ప్రాతిపదికన సర్వే నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో సుమా రు 94,637 ఎకరాల భూము ల సర్వే చేపట్టనున్నట్లు పేర్కొన్న కలెక్టర్,ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అధికా రులు సమన్వయంతో



పనిచేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాల ని,బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరిని చేరుకోవాలని ఆదేశించారు.అందరికీ ఎనిమరేషన్ దరఖాస్తులు అందేలా చూడాలన్నారు.ప్రతి 10 మంది బీఎల్‌వోలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి,పకడ్బం దీగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిర్వహిం చిన సమీక్షలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించి, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవోలు షర్మిల,జలకుమారి,గృహ నిర్మాణ శాఖ అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మోబిన్,కాళీచరణ్,మాధవి తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని వార్డు ప్రజల వినతి



**రాయికల్:జులై 10 (తెలంగాణ వాణి):**

రాయికల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు జగిత్యాల రోడ్డులో ప్రాంతంలో గత కొంతకాలంగా కనీస మౌలిక సదుపాయాలు లేక స్థానిక ప్రజలు ముఖ్యంగా వృద్దులు మరియు చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని మౌలిక సదుపాయాలు కల్పించాలని వార్డు ప్రజలు మునిసిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ముఖ్యంగా సిసి రోడ్డు లేకపోవడం,డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఇప్పటి వరకు తమ ప్రాంతంలో ఎలాంటి డ్రైనేజీ నిర్మాణం జరగలేదనీ దీనివల్ల మురుగునీరు రోడ్లపై నిలిచిపోయి,తీవ్రమైన దూర్వాసన తో పాటు దోమలు పెరిగిపోయి రోగాల బారిన పడుతున్నామని,త్రాగునీటి నల్లా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజా శ్రేయస్సును దృష్ట్యా మీరే స్వయంగా స్పందించి మా ప్రాంతాన్ని పరిశీలించి త్వరలో సిసి రోడ్డు,డ్రైనేజీ,నల్లా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపాలిటీ తరుపున చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

## తెలంగాణ ధూమ్ దాం లో ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీనివాస్



**ధర్మారం, జులై 10 (తెలంగాణ వాణి )**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో కాళ్లకు గజ్జె కట్టి తన ఆట పాటలతో ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాన్ని ఉధృతం చేసిన వారిలో ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామానికి చెందిన పోలవేని శ్రీనివాస్ ఒకరు, ఈయన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన పోలవేణి శ్రీనివాస్ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి వ్యవసాయం చేసుకుంటూ తనలో ఉన్న కళను తెలంగాణ ఉద్యమ సమయంలో కరీంనగర్, సిద్దిపేట, హైదరాబాద్ వంటి ప్రదేశాలలో అనేక ధూమ్ దాం కార్యక్రమాల్లో పాల్గొని ప్రపంచానికి తనకలను చాటి చెప్పాడు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన గొంతుకను అనేక స్టేజీలలో ప్రదర్శించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కాళ్లకు గజ్జ కట్టి గొంగడి భుజాన వేసుకొని రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పాటలు పాడుతూ కలను ప్రదర్శించి మండలంలో నే ప్రత్యేక గుర్తింపు పొందాడు. తెలంగాణ ఉద్యమకారుల చేత నంది అవార్డుతో పాటు మరెన్నో అవార్డును సొంతం చేసుకున్నాడు. తెలంగాణ సాంస్కృతిక విభాగం చైర్మన్ రసమయి బాలకృష్ణ నేతృత్వంలో ధూమ్ దాం కార్యక్రమాలలో పాల్గొన్న శ్రీనివాస్ గతంలో తన ఆర్థిక ఇబ్బందుల గురించి అనేకసార్లు తెలిపాడు. గ్రామీణ ప్రాంత కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతున్నాడు.

## పెళ్లి తర్వాత తిరుపతికి.. నిధి అగర్వాల్ కామెంట్స్



ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. గత కొన్నాళ్లలో చూసుకుంటే రష్మిక, సమంత తదితరుల వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఓ పక్క సినిమాలు చేసుకుంటూ మరోవైపు ఫ్యామిలీ లైఫ్ కూడా ఎంజాయ్ చేస్తున్నారు. ఇప్పుడీ లిస్టులో టాలీవుడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ కూడా చేరేలా కనిపిస్తోంది. తాజాగా తన పెళ్లి గురించి హింట్ ఇచ్చేలా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఓ మొబైల్ స్టోర్ ఓపెనింగ్ కోసం తాజాగా తిరుపతిలో సందడి చేసిన నిధి అగర్వాల్.. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'పెళ్లి తర్వాత తిరుపతికి వస్తాను. ప్రస్తుతానికి వివాహం గురించి ప్లాన్స్ ఏం లేవు. ఇంకా పెళ్లి కొడుకు దొరకలేదు. ప్రస్తుతం హిందీ, తెలుగులో తలో రెండు సినిమాలు చేస్తున్నాను' అని చెప్పుకొచ్చింది. నిధి అగర్వాల్ కెరీర్ విషయానికొస్తే.. హిందీలో తొలుత హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో అయితే సవ్యసాచి, మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్, రాజాసాబ్, హరిహర వీరమల్లు తదితర మూవీస్ చేసింది. కానీ వీటిలో 'ఇస్మార్ట్ శంకర్' తప్పితే ఈమెకు మరో సక్సెస్ అనేది లేకుండా పోయింది. గతేడాది రిలీజైన హరిహర వీరమల్లు, ఈ ఏడాది ప్రారంభంలో వచ్చిన రాజాసాబ్ చిత్రాలపై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది కానీ అవి డిజాస్టర్స్ అయ్యాయి. చూస్తుంటే త్వరలో పెళ్లి వార్త ఏమైనా చెబుతుందేమో?

## శాంతిభద్రతల పరి రక్షణకు సీసీ కెమెరాల నిఘా

- అత్యంత కీలకం: కరీంనగర్ సీపీ గౌస్ ఆలం
- కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో 21 నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన సిపి.
- కమిషనరేట్ వ్యాప్తంగా మరో 700 కెమెరాల ఏర్పాటు లక్ష్యం.,
- యువత డ్రగ్స్,సైబర్ గేమింగ్ అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలి.
- రోడ్డు ప్రమాద బాధితు లను కాపాడితే 'రహవీర్' పథకం ద్వారా రూ.25 వేల బహుమతి.



**తిమ్మాపూర్/గన్నేరువరం:జులై 10 (తెలంగాణ వాణి)**

శాంతి భద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్ర ణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం,పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఖాసీంపేట గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన 09 సీసీ కెమెరాలను, పరువెల్ల గ్రామంలోని 08 సీసీ కెమెరాలను,గునుకుల కొండా పూర్ గ్రామంలో 04 కెమెరాల ను ఆయన శుక్రవారం ప్రారం భించారు.అనంతరం గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో ఖాసీంపేటలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సీపీ ప్రారంభించారు.ఈ సందర్భం గా ఖాసీంపేటలో విద్యార్థులు, ప్రజలతో ఏర్పాటు చేసిన విస్తృత అవగాహన సదస్సు లో సీపీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూసీసీటీవీల విస్తరణ:ప్రతి గ్రామం,పట్టణం మరియు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి మూలను సీసీటీవీ నిఘా నీడలోకి తీసుకురావడమే పోలీసుల ముఖ్య ఉద్దేశం.రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో మరో 700 కొత్త కెమెరాలను అమర్చడమే లక్ష్యంగా పెట్టు కున్నామని ఆయన తెలిపా రు. సైబర్ నేరాలు – ఆన్‌లైన్ గేమింగ్ ముప్పు:ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువత ఆన్‌లైన్ గేమింగ్ బారిన పడి డబ్బులు నష్ట పోవడమే కాకుండా ఆత్మహ త్యలకు పాల్పడుతున్నారు. కరీంనగర్ జిల్లాలోనూ ఇలాం టి ఘటనలు వెలుగుచూస్తు న్నాయి.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు.మత్తు పదార్థాల నిర్మూలన: యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వీటి సరఫరా లేదా వాడకంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 'డయల్ 100'కు సమాచారం అందించాలి.యువత మత్తు కు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలన్నారు.రోడ్డు భద్రత –రహవీర్ పథకం:వాహనదారులు, ప్రయాణికులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధ నలు పాటించాలి.రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపాడే వారికి ప్రభుత్వం'రహవీర్ పథకం కింద రూ.25,000 నగదు పురస్కారం అందిస్తుంది.ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలి.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఖాసీంపేట సర్పంచ్ చంద్రయ్య,పరువెల్ల గ్రామ సర్పంచ్ లక్ష్మి – రాంరెడ్డి,స్థానిక ప్రజాప్రతిని ధులకు,గ్రామ ప్రజలకు సీపీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ కుమార్,తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, గన్నేరువరం ఎస్సై ఆవుల నరేందర్ రెడ్డిలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది,గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.






## 'వదలా' సినిమా మిమ్మల్ని వదలదు



ప్రముఖ నటుడు జగపతిబాబు లీడ్ రోల్ పోషిస్తున్న సస్పెన్స్ ఫ్యామిలీ థ్రిల్లర్ 'వదలా'. లయ, హృతికా శ్రీనివాస్ కీలక పాత్రధారులు. ఆకెళ్ల .వి కృష్ణ దర్శకుడు. కిశోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ్ నిర్మాతలు. ఈ నెల 17న సినిమా విడుదల కానున్నది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరిగింది. 'చాలా రోజుల తర్వాత నేను సోలోగా చేసిన సినిమా ఇది. ఈ థ్రిల్లర్ సినిమాలో నాకు ఇద్దరు హీరోయిన్లు కూడా ఉన్నారు. 'వదలా' అనేది క్యాచీ టైటిల్. ఈ సినిమా కథపై నాకు అపారమైన నమ్మకం. టైటిట్‌కి తగ్గట్టే ఈ సినిమా మిమ్మల్ని వదలదు.వీశీజఱవం ఇది మంచి ఫ్యామిలీ థ్రిల్లర్. అలాగే మంచి డ్రామా కూడా ఉంది. తప్పకుండా సినిమా అందర్నీ అలరిస్తుంది' అని జగపతిబాబు నమ్మకం వెలిబుచ్చారు. జగపతిబాబుతో మళ్లీ నటించడం పట్ల నటి లయ ఆనందం వ్యక్తం చేశారు. తమ సంస్థలో ఎన్నో చిత్రాలు నిర్మించామని, తొలిసారి థ్రిల్లర్ చేశామని, ఆదరిస్తారని నమ్మకంతో ఉన్నామని నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ అన్నారు. ఈ సినిమాకు కర్త, కర్మ, క్రియ మొత్తం జగపతిబాబేనని, ప్రాణం పెట్టి ఈ సినిమా చేశారని, కథ, కథనం, విషయాల్లోనే కాక, సాంకేతికంగా కూడా సినిమా అందర్నీ ఆకట్టుకుంటుందని దర్శకుడు ఆకెళ్ల వి.కృష్ణ నమ్మకంగా చెప్పారు. ఇంకా హృతికా శ్రీనివాస్ కూడా మాట్లాడారు.

## డిసెంబర్‌తో బన్నీ పార్ట్ పూర్తి?

ప్రస్తుతం అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ 'రాకా' షూట్‌లో బిజీగా ఉన్నారు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రం హైదరాబాద్ కేంద్రంగా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఇందులో విభిన్న కోణాలతో కూడిన పాత్రను బన్నీ పోషిస్తున్నారు. సైన్స్‌ఫిక్షన్ నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో దీపిక పదుకోన్ కథానాయిక. మృణాల్‌ఠాకూర్, జాన్వీ కపూర్ ప్రత్యేక పాత్రలు పోషిస్తున్నట్టు సమాచారం. ఇటీవలే విడుదలైన తోడేలు చేతులతో కూడిన బన్నీ ఫస్ట్‌లుక్ ఫిల్మ్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ కథతో తోడేలుకు ఉన్న సంబంధం అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశమైంది. ఇదిలావుంటే.. ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్‌లో ఈ సినిమాలోని అల్లు అర్జున్ పార్ట్ మొత్తం అట్లీ పూర్తి చేయనున్నారు. సన్ పిక్చర్స్ 800కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న 'రాకా' చిత్రం 2027 డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. జనవరి నుంచి లోకేష్ కనకరాజ్ సినిమా సెట్‌లోకి బన్నీ ఎంట్రీ ఇస్తారని ఇన్‌సైడ్ టాక్.

## రష్మిక అరుదైన ఫీట్




'మైసా' సినిమా కోసం తీవ్రంగా శ్రమిస్తున్నది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో ధైర్యసాహసాలు మూర్తీభవించిన గిరిజన మహిళగా ఆమె కనిపించనున్న విషయం తెలిసిందే. మహిళా ప్రధాన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పోరాట ఘట్టాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని చెబుతున్నారు. ఈ సినిమా కోసం బ్యాంకాక్‌లో మార్షల్ ఆర్ట్స్‌లో ట్రెయినింగ్ తీసుకుంది రష్మిక మందన్న. డూప్‌లేకుండా స్వయంగా పోరాట ఘట్టాల్లో పాల్గొన్నది. తాజాగా ఆమె భారతీయ సినిమాలో ఇప్పటివరకూ ఎవరూ చేయని ఓ అరుదైన ఫీట్‌ని సొంతం చేసుకుంది. 'మైసా' కోసం రెండు రోజుల్లో దాదాపు 20 గంటల పాటు అత్యంత క్లిష్టమైన అండర్ వాటర్ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు. వీటిలో డూప్ లేకుండా రష్మిక స్వయంగా పాల్గొన్నది. లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో కథానాయిక సొంతంగా చేసిన తొలి అండర్ వాటర్ ఫైట్ సీక్వెన్ ఇదే కావడం విశేషం. సన్నివేశాల్లో సహజత్వం కోసం రష్మిక స్వయంగా అండర్ వాటర్ ఫైట్ సీక్వెన్స్ చేసిందని, సినిమా పట్ల ఆమె అంకితభావానికి ఇదొక నిదర్శనమని మేకర్స్ పేర్కొన్నారు. త్వరలో ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాహుల్ రవీంద్రన్, ఈశ్వరీరావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, నిర్మాణం: అన్‌ఫార్ములా ఫిల్మ్స్, రచన–దర్శకత్వం: రవీంద్ర పుల్లె.

PUBLISHER, PRINTER &OWNED BY M PUSHPAVATHI H. NO:10-80/4,VIGNESHWARA COLONY, MARLU, MAHABUB NAGAR, TELANGANA -509001. PRINTED BY MYTHRI ART PRINTERS 10 DCC COMPLEX, MAHABUB NAGAR, TELANGANA. EDITER : SRINIVAS PARREPATI H NO:6-1262,ROAD -20, PARVATHAPUR, MEDIPALLY, MEDCHAL -MALKAJGIRI, TELANGANA -500098, TELTEL/2016/69844, PH: 9010899869, GMAIL : telanganachethanam@gmail.coms